ప్రజాశక్తి

గురువారం 27 మార్చి 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

జిల్లా అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

- 25 వేల ఎంఎస్ఎంఇల ఏర్పాటు
- రెండు మెగా ఇండస్ట్రీయల్ పార్కుల అభివృద్ధి
- అన్ని రంగాల్లో వృద్ధి సాధిస్తామన్న గుంటూరు కలెక్టర్
- కలెక్టర్ల సదస్సులో లక్ష్యాలను వివరించిన ఎస్.నాగలక్ష్మి

అభివృద్ధి ప్రణాళికను వివరిస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

జిల్లా సమగ్ర అభివృద్ధికి పలు లక్ష్యాలను నిర్ధేశించుకుని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ సిద్ధం చేసిన ప్రణాళికను బుధవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరుగుతున్న రాష్ట్ర స్థాయి కలెక్టర్ల సదస్సులో వివరించారు. పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా లక్ష్యాలను తెలియజేశారు. తయారీ రంగంలో ఐదువేల చిన్న, మధ్యతరహా, సూక్ష స్థాయి పరిశ్రమలు స్థాపనకు కృషి చేస్తామని, రెండు మెగా పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేస్తామని వివరించారు. పిఎం సూర్యఘర్ ద్వారా సోలార్ ద్వారా జిల్లాలో విద్యుత్ వినియోగం 3700 యూనిట్ల నుంచి 4200 మెగా యూనిట్లకు పెంచుతామన్నారు. ఇందుకు రూ.113 కోట్ల వరకు ఖర్చవుతుందన్నారు. ప్రతి రంగంలో 15 శాతం వృద్ధి రేటు సాధించేలా ప్రణాళికను సిద్ధం చేశారు. ప్రధానంగా వ్యవసాయం పరంగా 2.15 లక్షల ఎకరాల నుంచి విస్తీర్ణం 2.27 లక్షల ఎకరాలకు పెంచుతామని వెల్లడించారు. నాచురల్ ఫార్మింగ్‌ను 25 వేల ఎకరాల నుంచి 50 వేల ఎకరాలకు పెంచనున్నారు. కౌలురైతులకు ఈ ఏడాది ఇచ్చిన రుణాలు రూ.58 కోట్లనుంచి రూ.100 కోట్ల వరకు ఇప్పించనున్నారు. ఉద్యాన సాగును 42 వేల ఎకరాలకు పెంచాలని నిర్ణయించారు. సూక్ష సేద్యంను 35వేల ఎకరాలకు పెంచనున్నారు. పాల ఉత్పత్తిని 60 లక్షల లీటర్లకు పెంచునున్నట్టు నివేదికలో వెల్లడించారు. గడ్డి ఉత్పత్తిని 1.3 లక్షల మెట్రిక్ టన్నుల వరకు చేయనున్నారు.

2లో

గుంటూరు ఛానల్, యుజిడి పనులు చేయిస్తాం : సిఎం

గుంటూరు ఛానల్ ఆధునీకీకరణ, విస్తరణ పనులు చేపడతామని సిఎం చంద్రబాబు తెలిపారు. వెలగపూడిలో జిల్లా కలెక్టర్ల ముగింపు సదస్సులో ఆయన మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థలో పెండింగ్‌లో ఉన్న యూజీడీ పనులు పూర్తి చేస్తామన్నారు. ఎంటీఎంసీ పరిధిలో యూజీడీ, తాగునీటి సరఫరాకు సీఆర్డీఏ ద్వారా నిధులు కేటాయిస్తామన్నారు. చినకాకాని, మల్లయపాలెం వద్ద ఇండస్ట్రీ పార్కు భూసేకరణకు నిధులు మంజూరు చేస్తామన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మెటర్నిటీ వార్డులో పరికరాలు, ఫర్నీచర్‌కు నిధులు మంజూరుపై వైద్యారోగ్యశాఖ అధికారులు పరిశీలించాలని చెప్పారు. అంతకు ముందు కలెక్టర్ నాగలక్ష్మీ పెండింగ్‌లో ఉన్న పథకాలను వివరిస్తూ గుంటూరుతోపాటు మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థలో యూజీడీ పనులకు, తాగునీటి సరఫరా విస్తరణకు, గుంటూరు ఛానల్ అధునీకరణ, విస్తరణకు నిధులు, చినకాకాని, మల్లయపాలెంలో ఇండస్ట్రీల పార్కు ఏర్పాటుకు భూసేకరణ కోసం రూ.625 కోట్లు, గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో నిర్మిస్తున్న మెటర్నిటీ వార్డులో పరికరాలు, ఫర్నిచర్‌కు నిధులు ఇవ్వాలని కోరారు. ఇందుకు సిఎం అంగీకరించారు.

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న కోనూరు ఎంపిటిసి భార్య

ఏడుగురు ఎంపీటీసీలు కిడ్నాప్?

- తన భర్త కనిపించడం లేదని కోనూరు ఎంపీటీసీ భార్య ఫిర్యాదు
- టిడిపి వారే కిడ్నాప్ చేశారని వైసిపి ఆరోపణ

ప్రజాశక్తి - అచ్చంపేట

నూతన ఎంపిపి ఎన్నిక నేపథ్యంలో వైసిపికి చెందిన పలువురు ఎంపీటీసీల అదృశ్యం అచ్చంపేట మండలంలో కలకలం రేపుతోంది. వీరిని టిడిపి వారే కిడ్నాప్ చేశారని వైసిపి నాయకులు ఆరోపిస్తుండగా తన భర్త మంగళవారం రాత్రి నుండి కనిపంచడం లేదని, ఫోన్ కూడా స్విచ్ఆఫ్ చేసి ఉందని కోనూరు ఎంపిటిసి వై.నటరాజ్ భార్య పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. వైసిపి నుండి ఎన్నికైన ఎంపిపి భూక్య రజినిభాయ్ రాజీనామాతో మరో ఎంపిపి ఎన్నిక అనివారమైంది. గురువారం ఎన్నిక ఉంటుందని ఎంపిడిఒ కె.శ్రీనివాసరావు ప్రకటించగా ఈ నేపథ్యంలో ఏడుగురు ఎంపీటీసీలను టిడిపి నాయకులు కిడ్నాప్ చేశారని వైసిపి నాయకులు ఆరోపిస్తున్నారు.

అచ్చంపేట మండలంలో 17 ఎంపీటీసీ స్థానాలు ఉండగా మూడేళ్ల కిందట జరిగిన స్థానిక ఎన్నికల్లో 16 స్థానాల్లో వైసిపి, ఒక స్థానంలో టిడిపి అభ్యర్థులు గెలుపొందారు. ఎంపిపి స్థానం ఎస్టీలకు రిజర్వు కావడంతో తడువాయి ఎంపీటీసీ భూక్య రజిని భాయ్ ఎంపీపీగా

2లో

రోడ్డు ప్రమాదంలో ఆర్మీజవాను, జూనియర్ లైన్‌మెన్ మృతి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ద్విచక్ర వాహనాన్ని డిసిఎం వాహనం ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ఆర్మీ జవానుతో పాటు అతని స్నేహితుడు జూనియర్ లైన్‌మెన్ మృతి చెందిన సంఘటన మాచర్ల మండలం కొత్తపల్లి జంక్షన్ సమీపంలో మంగళవారం రాత్రి చోటు జరిగింది. ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం నారాయణపల్లి గ్రామానికి చెందిన ఎస్.ఇంద్రసేనారెడ్డి న్యూఢిల్లీలో ఆర్మీ జవానుగా విధులు నిర్వహిస్తున్నారు. నెల రోజుల క్రితం సెలవుపై సొంత ఊరుకి వచ్చాడు. మంగళవారం తన స్నేహితుడైన మార్కాపురం మండలం మిట్టమీదపల్లి గ్రామానికి చెందిన జూనియర్ లైన్‌మెన్ భవనమ్ కాసిరెడ్డితో కలిసి నాగార్జున సాగర్‌లోని బంధువుల ఇంటికి వచ్చి రాత్రి 10.30 గంటలకు తిరుగు ప్రయాణమయ్యారు. మాచర్ల పట్టణ శివారు కొత్తపల్లి జంక్షన్ సమీపం వద్దకు రాగానే బైక్‌ను సాగర్ వైపు వెళ్తున్న డీసీఎం వాహనం ఢీ కొట్టింది. ఇంద్రసేనారెడ్డికి తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందగా నరసరావుపేట ఆస్పత్రికి తరలించే క్రమంలో కాసిరెడ్డి మృతి చెందాడు ఘటనా స్థలిని విజయపురిసౌత్ ఎస్ఐ షేక్ మహమ్మద్ షఫీ పరిశీలించి కేసు నమోదు చేశారు.

ర్యాలీ చేస్తున్న పౌర సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు

భవిష్యత్ అవసరాలు తీర్చే ఆర్ఓబీని నిర్మించాలి

శంకర్ విలాస్ బ్రిడ్జి డిజైన్ మార్పుపై పౌర, ప్రజా సంఘాల ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర రాజధాని ప్రాంతంలోని గుంటూరు అన్ని వైపులా శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో బహుళ ప్రయోజనాలు, భవిష్యత్తు అవసరాలు తీర్చే విధంగా శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరగాలని ప్రజలు కోరుకుంటున్నారని శంకర్ విలాస్ ఫ్లైఓవర్ సాధన ఐక్య కార్యాచరణ సమితి నాయకులు ఎల్.ఎస్.భారవి అన్నారు. ఆర్ఒబి డిజైన్ మార్పును వ్యతిరేకిస్తూ బుధవారం స్థానిక శంకర విలాస్ కూడలి నుండి పెద్ద ఎత్తున వివిధ పార్టీలు, పౌర, వర్తక, వ్యాపార, సంఘాల నాయకులు పౌర సభ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వరకూ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు భారవి మాట్లాడుతూ ఫ్లైఓవర్ కోసం గుంటూరు ఎంపి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి సేతుబంధన్ పథకం ద్వారా రూ.98 కోట్లు నిధులు విడుదలయ్యేలా చేశారన్నారు. ఆ సందర్భంగా ప్రాజెక్టు కార్యరూపం దాల్చి హిందూ కాలేజి నుండి లాడ్జి సెంటర్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం 100 అడుగుల వెడల్పుతో ఐకానిక్ మోడల్లో నిర్మాణం జరుగునున్నదని మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రకటించారన్నారు. తీరా చూస్తే అనేక సవరణలతో డిజైన్ చేశారన్నారు. ఫ్లైఓవర్ కేవలం ఏసీ కళాశాల నుండి అరండల్‌పేట 7, 8 లైన్ల వరకే నిర్మిస్తామని కొత్త డిపిఆర్ తయారు చేశారన్నారు. నూతన డిపిఆర్‌తో ఫ్లైఓవర్ నిర్మాణం జరిగితే అది ఏ మాత్రం భవిష్యత్తు అవసరాలను తీర్చదని స్పష్టం చేశారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా ఉన్న వనరులతోనే ఫ్లైఓవర్ నిర్మాణానికి సంకల్పించడం సరికాదన్నారు. ప్రస్తుత డిజైన్‌లో రైల్వే అండ్ అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయట్లేదని, భవిష్యత్‌లో నిర్మించుకోవటానికి అవకావం మాత్రమే కల్పించారన్నారు. దాదాపు 3, 4 ఏళ్లు పట్టే

2లో

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

ఆర్ఓబి నిర్మాణానికి అందరూ సహకరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణంలో భాగంగా రోడ్డు విస్తరణలో ప్రభావితమయ్యే భవనాలకు నష్ట పరిహారం, టిడిఆర్ బాండ్లను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. ఆర్ఓబీ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. బుధవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణం వల్ల ప్రభావితమయ్యే భవనాల యజమానుల్లో కోర్ట్‌ను ఆశ్రయించిన చేసిన వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్ఓబీ నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించామని, ఇప్పటికే ప్రభావిత భవనాల్లో 36 మంది అంగీకార పత్రాలు అందించారని, మరికొందరు కోర్టులను ఆశ్రయించారని అన్నారు. వారంతా ఆర్ఓబికి వ్యతిరేకం కాదని, కేవలం నష్టపరిహారంపైనే కోర్టుకు వెళ్లారని చెప్పారు. ఆర్ఓబి నిర్మాణ టెండర్లు ఈనెలాఖరు నాటికి ఫైనల్ అవ్వడం, ఏప్రిల్ 15 తర్వాత పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. రోడ్డు విస్తరణ జరిగే ప్రాంతాల్లో పట్టణాల్లో స్ట్రక్చరల్ నష్ట పరిహారం

2లో

రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.25 (గురువారం - సాయంత్రం)

సహార్ : 4.50 (శుక్రవారం - ఉదయం)

టిడిపిలోకి ఒప్పిచర్ల-1 ఎంపిటిసి

ప్రజాశక్తి - కారంపూడి

మండలంలోని ఒప్పిచర్ల-1 ఎంపిటిసి పిన్నెల్లి అనంతరామయ్య వైసిపిని వీడి బుధవారం టిడిపిలో చేరారు. స్థానిక ఆర్ అండ్ బీ బంగ్లాలో ఆయన్ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరామయ్యతోపాటు పిన్నెల్లి నరసింహారావు, పిన్నెల్లి మల్లికార్జునరావు, దేవరగట్టు వెంకటనర్సయ్య, పిన్నెల్లి శ్రీను, ఇరుకులపాటి అర్జునరావు కూడా టిడిపిలో చేరారు.

నవోదయం సీటు సాధించిన అభిరానందన్

ప్రజాశక్తి - నాదెండ్ల

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గణపవరంలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి కొండేపాగ అభిరానందన్, 2025-26 విద్యా సంవత్సరానికి జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఆరవ తరగతి ప్రవేశమునకు సీటు సాధించాడు. విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలోకం మారుతి రావు, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చినందుకు మండల విద్యాశాఖ అధికారి ఈమని కృష్ణా రెడ్డి ఉపాధ్యాయులను అభినందించారు.

నైపుణ్యం లేని టెక్నీషియన్లను కట్టడి చేయండి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

రిఫ్రిజిరేషన్ అండ్ ఏసీ టెక్నీషియన్ల పేరుతో పట్టణంలో నైపుణ్యం లేని కొత్త వ్యక్తులు తిరుగుతున్నారని, వారిని కట్టడి చేయాలని డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణికి యూనియన్ నాయకులు బుధవారం విన్నవించారు. సంఘం పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ దాసరి రమేష్, వైస్ ప్రెసిడెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ పట్టణంలో రిఫ్రిజిరేషన్ అండ్ ఏసీ టెక్నీషియన్ల కార్మికులు సుమారు 50 మంది వరకు పనిచేస్తున్నారన్నారు. అయితే ఇటీవల కొంతకాలంగా పలువురు వ్యక్తులు తామూ టెక్నీషియన్లమేనంటూ తక్కువ రేటుకే పనులు చేస్తామంటూ పలు వార్డులలో తిరుగుతున్నారన్నారు. శిక్షణేమీ పొందకుండా ఏసీ పనులు చేస్తే షార్ట్ సర్క్యూట్ జరిగి గృహాలకు నష్టం జరిగే అవకాశాలున్నాయన్నారు. ముందు జాగ్రత్తగా ప్రమాదకర సంఘటనలు జరగకుండా ప్రభుత్వాధికారులు వారిని కట్టడి చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో షేక్ బాజీ, నరసింహారావు, జాకీర్, సైదులు, పండు, గౌస్, షాకీర్, బాబు, మధు, వెంకటేష్, మీరావలి పాల్గొన్నారు.

జెఎన్‌టియు వీసిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కాకానిలోని జెఎన్‌టియు కళాశాలలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిఎస్ఆర్‌కె ప్రసాద్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు బుధవారం కలిశారు. రానున్న నూతన విద్యా సంవత్సరం నాటికి కళాశాలలో జరుగుతున్న తరగతి గదులు, హాస్టల్, క్రీడా ప్రాంగణం పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు.

జిల్లా అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

మొక్కల పెంపకానికి సంబంధించి 8 లక్షల మొక్కలను పంపిణీ చేయనున్నారు. చేపలు, రొయ్యల ఉత్పత్తికి చర్యలు తీసుకోనున్నారు.

జిల్లాలో మైనింగ్ విభాగాలకు సంబంధించి 20 లక్షల మెట్రిక్ టన్నులు మెటల్ ఉత్పత్తి అందుబాటులోకి తెస్తామని, 15 లక్షల మెట్రిక్ టన్నుల గ్రావెల్, 30 లక్షల టన్నుల ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచుతామని చెప్పారు .జలజీవన్ మిషన్ ద్వారా జిల్లాలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు, రక్షిత నీటిని సరఫరా చేస్తామన్నారు. ఈ ఏడాది గ్రామీణ ప్రాంతాల్లో 25 వేల కుటుంబాలకు, పట్టణ ప్రాంతాల్లో 25 వేల కుటుంబాలకు రక్షిత నీటి పథకాన్ని అమలు చేస్తామన్నారు. జిల్లాలో రూ.233.96 కోట్లతో 142 కిలో మీటర్ల మేరకు రహదారులు అభివృద్ధి చేస్తామన్నారు. ఇంటింటికి గ్యాస్ సరఫరా పథకాన్ని 5 వేల కుటుంబాలకు వర్తింప చేస్తామన్నారు. గుంటూరులోని పలు ప్రాంతాల్లో ఆర్‌వోబిల నిర్మాణం, జాతీయ రహదారికి అనుసంధానం కోసం రూ.254.24 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రాజధాని ప్రాంతంలో స్టార్ హోటళ్ల నిర్మాణం, రెస్టారెంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్తక, వాణిజ్య రంగాల్లో మరో 20 వేల ఎంఎస్ఎంఈలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. రైల్వే పరంగా ఎర్రుబాలెం నుంచి నంబూరు వరకూ అమరావతి రాజధానికి అనుసంధానంతో నూతన రైల్వే ఏర్పాటు అవుతుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు నూతన కోల్డ్ స్టోరేజీ నిర్మాణం, జిల్లాలో రవాణా సదుపాయల మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గుంటూరులో ఇఎస్ఐ ఆస్పత్రినిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఇంటిగ్రేటెడ్ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మాణం చేస్తామన్నారు. శాంతి భద్రల పరిరక్షణకు పలు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు.

ఏడుగురు ఎంపిటిసిలు కిడ్నాప్?

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికయ్యారు. ఇటీవల ఆమె రాజీనామా చేయగా గ్రంథసిరి ఎంపిటిసి ఎస్.గంగయ్య మృతి చెందారు. ప్రస్తుతం 16 మంది ఎంపిటిసిలున్నారు. అయితే వీరిలో అచ్చంపేట-1, అచ్చంపేట-3, కోనూరు, కస్తాల, కొండూరు, చింతపల్లి, చెరుకుంపాలెం ఎంపిటిసిలు కనిపించడం లేదు. గురువారం జరిగే ఎంపిపి ఎన్నికకు కోరం లేకుండా చేసి ఎన్నికను వాయిదా వేయించి ఆ తర్వాత వైసిపి ఎంపిటిసిలను ప్రలోభ పరచి ఎంపిపి స్థానాన్ని కైవసం చేసుకోవాలని టిడిపి చూస్తోందని ఆరోపిస్తున్నారు.

పాలపాడు ఉప సర్పంచ్ ఎన్నిక నిలుపుదల

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం పాలపాడు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను నిలుపుదల చేస్తున్నట్లు ఎన్నికల కమిషన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామ 4వ వార్డు మెంబర్ మృతి చెందిన విషయం ఆలస్యంగా తెలుసుకున్న నేపథ్యంలో ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు నిలిపేసినట్లు తెలిపారు.

ఆర్ఓబి నిర్మాణానికి అందరూ సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

(భవన నిర్మాణ వయస్సుని అనుసరించి), స్థలాలకు టిడిఆర్ బాండ్లు అందిస్తామని చెప్పారు. మరో విధానంలో భూసేకరణ ద్వారా కూడా విస్తరణ పనులు చేపడతామన్నారు. భూసేకరణ చట్టం-2013 ప్రకారం నగర పరిసరాల్లో మార్కెట్ విలువపై 2 రెట్లు నష్టపరిహారం ఇస్తామని, అదే చర్చల ద్వారా అంగీకార పత్రం ఇస్తే కోల్పోతున్న భూమికి 4 రెట్లు విలువైన టిడిఆర్ బాండ్లు ఇస్తామని వివరించారు. విస్తరణ ప్రభావిత భవన యజమానులు ఏ అనుమానం ఉన్నా, సమస్య ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావొచ్చని తెలిపారు. సమావేశంలో సిటీ ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్‌కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏల్చూరి వెంకటేశ్వర్లు, ఏసీపీలు పాల్గొన్నారు.

భవిష్యత్ అవసరాలు తీర్చే ఆర్‌ఓబిని నిర్మించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టుకు ఆర్‌యుబి లేకపోవటం వల్ల ప్రజలు తీవ్రమైన ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటారన్నారు. కావున ఆర్‌ఓబి కంటే ముందుగానే అండర్ బ్రిడ్జి నిర్మాంచాలని కోరారు. ఫ్లై ఓవర్‌కు ఇరువైపులా 30 అడుగుల వెడల్పుతో సర్వీసు రోడ్లు, సింగిల్ పిల్లర్ మెట్రో హైట్ సిస్టం ఫ్లైఓవర్ ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని, గతంలో మాజీ ఎంపీ గల్లా జయదేవ్ ప్రకటించిన రూ.147 కోట్లతో ఫ్లైఓవర్ ప్రాజెక్టు నిర్మించాలని, గతంలో పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు ప్రకటించిన విధంగానే లాడ్జి సెంటర్ నుండి హిందూ కళాశాల వరకు నిర్మించాలని కోరారు. అందుకు అందుకు అవసరమైన అదనపు నిధుల కోసం ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏల్చూరి వెంకటేశ్వర్లు, అవగాహన కార్యదర్శి కొండా శివరామరెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ వల్లూరు సదాశివరావు, రాధాకృష్ణ, హౌస్ ఓనర్స్ అసోసియేషన్ పిఎస్ మూర్తి, రాజ్యాంగ చర్చా వేదిక అవధానుల హరి, డెమొక్రటిక్ ఫోరం మల్లికార్జునరావు, జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

రుణ ఇంటర్వ్యూలకు 140 మంది హాజరు

ప్రజాశక్తి - రెంటచింతల

మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం వివిధ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారు 140 మంది హాజరైనట్లు ఎంపిడిఓ కే. సరోజినీ దేవి తెలిపారు. కార్పొరేషన్ రుణాల కోసం బిసి, రెడ్డి, ఈడబ్ల్యూఎస్, కమ్మ, కాపు వర్గాలకు చెందిన వారు దరఖాస్తులు చేశారన్నారు ఎస్‌బి ఐ, యూనియన్ బ్యాంక్ సిజిబివి బ్యాంకులకు చెందిన మేనేజర్లు అంజి నాయక్, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు గోపాల్ ఈవోపీఆర్డి శ్రీనివాసరావు సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిఎసిఎస్‌లో కంప్యూటరీకరణపై అవగాహన

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని వ్యవసాయ పరపతి సహకార సంఘం సభ్యులకు కంప్యూటరీకరణపై బుధవారం పట్టణంలోని గుంటూరు జిల్లా సహకారం సంఘం బ్యాంకులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఐఎస్ సిహెచ్.స్వరూపరాణి హాజరయ్యారు. కార్యక్రమానికి పిడుగురాళ్ల సిఇవో వీరారెడ్డి అధ్యక్షత వహిం చారు. స్వరూపరాణి మాట్లాడుతూ డిజిటల్ సేవలలో భాగంగా వ్యవసాయ పరమితి సహకార సంఘలకూ కంప్యూటరీకరణపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. మారుతున్న కాలానికి అణుగుణంగా ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ సేవలు గురించి తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రఫీ,సూపర్ వైజర్ వెంకయ్య, బ్యాంకు సిబ్బంది మాజీ మేనేజర్ పున్నారావు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాల్సిందేనని నరసరావుపేట ట్రాఫిక్ సిఐ సిహెచ్. లోకనాథం అన్నారు. పల్నాడు రోడ్డులోని మయూరి సెంటర్లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై బుధవారం అవగాహన కల్పించారు. సిఐ మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, మద్యం తాగి, ఓవర్‌లోడ్‌తో వాహనాలను నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. వాహనాలను నడిపేటప్పుడే కాకుండా పార్కింగ్ చేసే సమయంలో కూడా ట్రాఫిక్ రూల్స్‌ను కచ్చితంగా పాటించాలన్నారు. వాహనదారులు నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదాలకు గురైతే వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడతారని అన్నారు. ఎవరికి వారే స్వచ్ఛందంగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని, ఆటో డ్రైవర్లు అందరూ యూనిఫాం వేసుకోవాలని చెప్పారు. ఈ మేరకు ఆటో డ్రైవర్లకు యూనిఫాంను అందజేశారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము, తిక్కిరెడ్డిపాలెం

టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 05/2025, తేది 26-03-2025.

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, తిక్కిరెడ్డిపాలెం గ్రామ పంచాయతి కి 2025-26సం నకు ఈ దిగువ షెడ్యుల్లో చూపబడిన విధముగా ప్రజారోగ్య పనులు చేయుటకు వ్యక్తులు సేవలు, రక్షిత మంచినీటి పథకమునకు చెందిన పనులు చేయుటకు వ్యక్తుల సేవలువీధి లైట్లు రిపేర్ చేయు వ్యక్తి సేవలు, 2025-26సం నకు ప్రజారోగ్య సామానులు P.W.S. స్కీమ్ సామానులు, విద్యుత్ విడి భాగములు, మరియు స్టేషనరి సామానులు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి గారిచే గాని, వారిచే అనుమతి పొందిన వారిచే గాని 29-03-2025 మధ్యాహ్నం గం.1-00 ల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రంగం. 4-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండర్ ఫారంకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా లేదా మార్పు చేయుటకు పంచాయితీ కార్యదర్శి గారికి పూర్తి అధికారము గలదు.

షెడ్యూలు

వ నెం	టెండర్ వివరములు	పోస్టుల సంఖ్య	ధరావత్తు 1 పోస్టు కి రూ
1	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై స్వీపర్ పోస్ట్ నకు	1	రూ.100
2.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై ట్యాంకు వాచర్ పోస్టనకు	1	రూ.100
2.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై P.W.S. పంపు ఆపరేటర్ పోస్ట్	1	రూ.100
3.	2025-26 వ సం॥ మునకు ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట.	1	రూ.100
4.	2025-26 వ సం॥ మునకు P.W.S. స్కీమ్ సామానులు సప్లైచేయుట.		రూ.200
5.	2025-26 వ సం॥ మునకు విద్యుత్ విడి భాగములు సప్లైచేయుట.		రూ.200
6.	2025-26 వ సం॥ మునకు స్టేషనరి సామానులు సప్లైచేయుట.		రూ.200

స్థలము :- తిక్కిరెడ్డిపాలెం
తేది :-26-3-2025

సం॥ జి.మాధవి
పంచాయతీ కార్యదర్శి,
తిక్కిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయము, గొట్టిపాడు

టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 09/2025, తేది 21-03-2025.

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, గొట్టి పాడు గ్రామ పంచాయతి కి 2025-26 సం నకు ఈ దిగువ షెడ్యుల్లో చూపబడిన విధముగా ప్రజారోగ్య పనులు చేయుటకు వ్యక్తులు సేవలు, రక్షిత మంచినీటి పథకమునకు చెందిన పనులు చేయుటకు వ్యక్తుల సేవలు వీధి లెట్లు రిపేర్ చేయు వ్యక్తి సేవలు, 2025-26 సం P.W.S. స్కీమ్ సామానులు, విద్యుత్ విడి భాగములు, మరియు స్టేషనర్ సామానులు, ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట, సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి గారిచే గాని, వారిచే అనుమతి పొందిన వారిచే గాని 29-03-2025 మధ్యాహ్నం గం. 1-00 ల వరకు అదేరోజు సాయంత్రం గం. 4-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండర్ ఫారంకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ నెం	టెండర్ వివరములు	పోస్టుల సంఖ్య	ధరావత్తు 1 పోస్టు కి రూ
1	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై స్వీపర్ కం క్లీనర్స్ పోస్టులు	6	రూ.100
2.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై స్వీపర్ కం నైట్ వాచ్‌మెన్ పోస్ట్	1	రూ.100
3.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై ఎలక్ట్రీషియన్ పోస్ట్	1	రూ.100
4.	2025-26 వ సం॥ మునకు ఎలక్ట్రీషియన్ కం హెల్పర్	1	రూ.100
5.	2025-26 వ సం॥ మునకు ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట.		రూ.200
6.	2025-26 వ సం॥ మునకు P.W.S. స్కీమ్ సామానులు సప్లైచేయుట.		రూ.200
7.	2025-26 వ సం॥ మునకు విద్యుత్ విడి భాగములు సప్లైచేయుట.		రూ.200
8.	2025-26 వ సం॥ మునకు స్టేషనరి సామానులు సప్లైచేయుట.		రూ.200

స్థలము :- గొట్టిపాడు
తేది :-21-3-2025

సం॥ సిహెచ్.కళ్యాణి
పంచాయతీ కార్యదర్శి,
గొట్టిపాడు గ్రామపంచాయతీ.

మాట్లాడుతున్న ఎం రవి

కొండవీటి వాగు విస్తరణ పేరుతో ఇళ్లు తొలగించొద్దు : సిపిఎం

ప్రజాశక్తి - తాడేపల్లి

రాజధాని ముఖద్వారమైన ఉండవల్లిలో కొండవీటి వాగు విస్తరణ పేరుతో మార్కింగ్ ఇచ్చిన ఇళ్ల యజమానులను కలసి బుధవారం సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ నాయకులు వివరాలు తెలుసుకున్నారు. ఈ మేరకు కోలా సుబ్బారావు వీధిలో మార్కింగ్ ఇచ్చిన ఇళ్లను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడారు. కొండవీటి వాగును 175 మీటర్లు విస్తరణ చేస్తామని ఇళ్లకు, అపార్ట్మెంట్లకు, మార్కింగ్ ఇచ్చి, ఇల్లు తొలగిస్తామని సి ఆర్ డి ఏ అధికారులు చెపుతుండటంతో గృహ యజమానులు ఆందోళన చెందుతున్నారన్నారు. కొండవీటి వాగు విస్తరణ పేరుతో ఇల్లు తొలగించవద్దని, ఆందోళనలో ఉన్న గృహ యజమానులతో తక్షణం సిఆర్‌డిఏ అధికారులు వెంటనే సమావేశం నిర్వహించి , వారి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కొండవీటి వాగు విస్తరణను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని ఇళు తొలగించకుండా అలైన్మెంట్ మార్పులు చేయాలని రవి కోరారు. కార్యక్రమంలో నాయకులు టి బిక్కిరెడ్డి, ఆర్‌వి రాఘవయ్య, సైకం వెంకట నారాయణ, కే రామకృష్ణ పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం, వల్లభాపురం
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 09/2025 **తేది: 24/03/2025**

గుంటూరు జిల్లా కొల్లిపర మండలము వల్లభాపురం గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదాహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ టెండర్లను ది. 28-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునుకి గాని వారి అనుమతి పొడిన వారికి గాని అందచేయవలసినదిగా కొరటమైనది సకాలంలో రాని టెండర్లు దారావత్తు లేని టెండర్లు స్వీకరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకోన వచ్చును.

షెడ్యూలు

వ.నెం	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు రూ.
1.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు స్వీపర్లు గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -9	50-00
2.	టెండర్ పద్ధతి పైది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు ఎలక్ట్రిషియన్ గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	50-00
3.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు పంపు మెకానిక్‌గా గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	50-00
4.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	50-00
5.	వల్లభాపురం గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట	100-00
6.	వల్లభాపురం గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన PWS సామాన్లు సప్లయ్ చేయుట	100-00
7.	వల్లభాపురం గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పంపు సామాన్లు సప్లయ్ చేయుట	100-00
8.	వల్లభాపురం గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	100-00

(సం॥) ఎం.పద్మావతిదేవి, పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, వల్లభాపురం

గ్రామ పంచాయితీ కార్యాలయం, పిడపర్రు
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 07/2025 **తేది: 24/03/2025**

గుంటూరు జిల్లా కొల్లిపర మండలము పిడపర్రు గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదాహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ్ టెండర్లను ది. 28-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునుకి గాని వారి అనుమతి పొడిన వారికి గాని అందచేయవలసినదిగా కొరటమైనది సకాలంలో రాని టెండర్లు దారావత్తు లేని టెండర్లు స్వీకరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకోన వచ్చును.

షెడ్యూలు

వ.నెం	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు రూ.
1.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు స్వీపర్లు గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -2	50-00
2.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	50-00
3.	పిడపర్రు గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట	100-00
4.	పిడపర్రు గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన PWS సామాన్లు సప్లయ్ చేయుట	100-00
5.	పిడపర్రు గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పంపు సామాన్లు సప్లయ్ చేయుట	100-00
6.	పిడపర్రు గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	100-00

(సం॥) ఎం.పద్మావతి దేవి,
పంచాయతీ కార్యదర్శి, (ఇన్‌ఛార్జి), గ్రామపంచాయతీ, పిడపర్రు

M/s SAHASRA DEVELOPERS
Regd No.44/2014 at Guntur

PUBLIC NOTICE
RETIREMENT OF PARTNER

This is to notify the general public that my client Medasani Diwakar Babu S/o. Late Rama Krishna R/o.Flat No.101, Sri Nilayam Apartment, Chaitanya Puri 3rd Lane Extenction, 2nd Lane, Soubhagya Nagar, Koretipadu, Guntur, stand retired as managing Partner of the Firm with effect from 17th September 2019 and for evidencing the same a Retirement cum reconstitution deed was registered with Registrar of Firms, Guntur.

At the time of retirement, it was agreed by the retiring partner, Continuing Partner and New Partner that the Continuing Partner and new partner shall become the absolute owners of the all the assets, liabilities, stock in trade, property, fixtures, articles and goodwill of the said business of and shall also be entitled to carry on and continue the said business under the name and style of "SAHASRA DEVELOPERS".

SAHASRA DEVELOPERS, firm Registration No.44/2014, has its Principal office located at D.No. 5-88-1,2nd Floor,3rd Lane, Lakshmipuram, Guntur.

If any individual, company or organization has any objection with regard to this notice, kindly contact the said Firm or the Registrar of Firms, Guntur, within seven (7) days from the date of publication of this notice. Upon conclusion of the period of seven (7) days, no objection would be acceptable or entertained and the aforesaid retired partner shall not be responsible thereof in any manner whatsoever.

ELLA KARTHEAK RAVI SIMHA, Advocate,
Flat No. 101, Matrusri Nandan Apartment,
3rd Lane, Ravindra Nagar, Pattabhipuram,
Guntur-522006, Ph-9700091919.

గ్రామ పంచాయతీ కార్యాలయము, కొండెపాడు
టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 13/2025, **తేది 15-03-2025.**

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, కొండెపాడు గ్రామ పంచాయతి కి 2025-26సం నకు ఈ దిగువ షెడ్యూల్లో చూపబడిన విధముగా ప్రజారోగ్య పనులు చేయుటకు వ్యక్తులు సేవలు, రక్షిత మంచినీటి పథకమునకు చెందిన పనులు చేయుటకు వ్యక్తుల సేవలువీధి లైట్లు రిపేర్ చేయు వ్యక్తి సేవలు, 2025-26సం నకు ప్రజారోగ్య సామానులు P.W.S. స్కీమ్ సామానులు, విద్యుత్ విడి భాగములు, మరియు స్టేషనరి సామానులు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి గారిచే గాని, వారిచే అనుమతి పొందిన వారిచే గాని 29-03-2025 మధ్యాహ్నం గం.1-00 ల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రంగం. 4-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండర్ ఫారంకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా లేదా మార్పు చేయుటకు పంచాయితీ కార్యదర్శి గారికి పూర్తి అధికారము గలదు.

షెడ్యూలు

వ నెం	టెండర్ వివరములు	పోస్టుల సంఖ్య	ధరావత్తు 1 పోస్టు కి రూ
1	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై స్వీపర్ పోస్ట్ నకు	1	రూ.100
2.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై P.W.S. పంపు ఆపరేటర్ పోస్ట్	1	రూ.100
3.	2025-26 వ సం॥ మునకు ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట.	1	రూ.200
4.	2025-26 వ సం॥ మునకు P.W.S. స్కీమ్ సామానులు సప్లైచేయుట.	1	రూ.200
5.	2025-26 వ సం॥ మునకు విద్యుత్ విడి భాగములు సప్లైచేయుట.	1	రూ.200
6.	2025-26 వ సం॥ మునకు స్టేషనరి సామానులు సప్లైచేయుట.	1	రూ.200

స్థలము :-కొండెపాడు
తేది :-15-3-2025

సం॥ ఆర్.విశాలాక్షి
పంచాయతి కార్యదర్శి,
కొండెపాడు గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయితీ కార్యాలయం, అన్నవరపులంక
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 06/2025 **తేది: 24/03/2025**

గుంటూరు జిల్లా కొల్లిపర మండలము అన్నవరపులంక గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదాహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డ్‌టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ టెండర్లను ది. 28-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునుకి గాని వారి అనుమతి పొడిన వారికి గాని అందచేయవలసినదిగా కొరటమైనది సకాలంలో రాని టెండర్లు దారావత్తు లేని టెండర్లు స్వీకరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకోన వచ్చును.

షెడ్యూలు

వ.నెం	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు రూ.
1.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు స్వీపర్లు గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -2	50-00
2.	టెండర్ పద్ధతి పైది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు ఎలక్ట్రిషియన్ గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	50-00
3.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు పంపు మెకానిక్‌గా గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	50-00
4.	అన్నవరపులంక గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట	100-00
5.	అన్నవరపులంక గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన PWS సామాన్లు సప్లయ్ చేయుట	100-00
6.	అన్నవరపులంక గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పంపు సామాన్లు సప్లయ్ చేయుట	100-00
7.	అన్నవరపులంక గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	100-00

(సం॥) షేక్ జిలానీ, పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, అన్నవరపులంక.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
Crl.Appeal No. 123 /2023

కోట స్వాతి .....అప్పిలెంటు

మరియు

కోట విజయ్ కుమార్ రెడ్డి వగైరాలు...రెస్పాండెంట్లు

టు,
4వ రెస్పాండెంటు:
కోట నరేంద్ర కుమార్ రెడ్డి, తండ్రి.రామ కోటి రెడ్డి, నివాస డోర్ నెం.3-29-13/ఎ, కృష్ణ నగర్ 4వలైను, బృందావన్ గార్డెన్స్, గుంటూరు.

పై నెంబరు క్రిమినల్ అప్పీలులో 4వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.21-04-2025 కి వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది :21-04-2025

రూళ్ళ మాధవి,
కొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి,
అప్పీలెంటు తరపు న్యాయవాదులు,
గుంటూరు.

గ్రామ పంచాయితీ కార్యాలయం, సిరిపురం
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 03/2025 **తేది: 24/03/2025**

గుంటూరు జిల్లా కొల్లిపర మండలము, సిరిపురం గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదాహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ టెండర్లను ది. 28-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునుకి గాని వారి అనుమతి పొడిన వారికి గాని అందచేయవలసినదిగా కొరటమైనది సకాలంలో రాని టెండర్లు దారావత్తు లేని టెండర్లు స్వీకరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకోన వచ్చును.

షెడ్యూలు

వ.నెం	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు రూ.
1.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు స్వీపర్లు గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	50-00
2.	టెండర్ పద్ధతి పైది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు ఎలక్ట్రిషియన్ గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	50-00
3.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు పంపు మెకానిక్‌గా గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	50-00
4.	సిరిపురం గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట	100-00
5.	సిరిపురం గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన PWS సామాన్లు సప్లయ్ చేయుట	100-00
6.	సిరిపురం గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పంపు సామాన్లు సప్లయ్ చేయుట	100-00
7.	సిరిపురం గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	100-00

(సం॥) కె.వి.లక్ష్మి పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, సిరిపురం.

గ్రామ పంచాయతీ కార్యాలయము, గనికపూడి
టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 03/2025, **తేది 21-03-2025.**

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, గనిక పూడి గ్రామ పంచాయతి కి 2025-26 సం నకు ఈ దిగువ షెడ్యూల్లో చూపబడిన విధముగా ప్రజారోగ్య పనులు చేయుటకు వ్యక్తులు సేవలు, రక్షిత మంచినీటి పథకమునకు చెందిన పనులు చేయుటకు వ్యక్తుల సేవలు వీధి లెట్లు రిపేర్ చేయు వ్యక్తి సేవలు, 2025-26 సం P.W.S. స్కీమ్ సామానులు, విద్యుత్ విడి భాగములు, మరియు స్టేషనర్ సామానులు, ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట, సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి గారిచే గాని, వారిచే అనుమతి పొందిన వారిచే గాని 29-03-2025 మధ్యాహ్నం గం. 1-00 ల వరకు అదేరోజు సాయంత్రం గం. 4-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండర్ ఫారంకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ నెం	టెండర్ వివరములు	పోస్టుల సంఖ్య	ధరావత్తు 1 పోస్టు కి రూ
1	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై మోటారు ఆపరేటర్ పోస్ట్	1	రూ.100
2.	2025-26 వ సం॥ మునకు ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట.		రూ.200
3.	2025-26 వ సం॥ మునకు P.W.S. స్కీమ్ సామానులు సప్లైచేయుట.		రూ.200
4.	2025-26 వ సం॥ మునకు విద్యుత్ విడి భాగములు సప్లైచేయుట.		రూ.200
5.	2025-26 వ సం॥ మునకు స్టేషనరి సామానులు సప్లైచేయుట.		రూ.200

స్థలము :- గనికపూడి
తేది :-21-3-2025

సం॥ సిహెచ్.కళ్యాణి
పంచాయతీ కార్యదర్శి,
గనికపూడి గ్రామపంచాయతీ.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ సిటీ, ఇంచిపేట, లక్ష్మయ్య వీధి డోర్ నెం. 8-6-62కు ఏరియా వాస్తవ్యుడైన షేక్ ఇమామ్ సాహెబ్ గారి కుమారుడు షేక్ అబ్దుల్ రహీం అనే నా క్లయింట్ యెక్క నాన్న గారికి సాధు నరసింహయ్య గారి కుమారుడు గంగాధరం గారి దగ్గర నుంచి క్రయం పొంది శ్రీ ప్రత్తిపాడు రిజిష్టర్ ఆఫీస్ లో దస్తావేజు నెం. 885/1963వ సం॥ము దఖలు పరుచుకున్నానని యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు యెక్క నాన్న గారి తాలూకు ఆస్థి అయిన షేక్ ఇమామ్ సాహెబ్(లేటు) తండ్రి ఖరీమ్ సాహెబ్ అను వారికి గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలములోని, ఈదులపాలెం గ్రామ రెవిన్యూ పరిధిలో గల సర్వేనెం. 17,18లలో కలిపి పూర్తి విస్తీర్ణము య. 57.00 యకరములు భూమిని పాకాలపాడు గ్రామ కాపురస్తుడు సాధు నరసింహయ్య గారి కుమారుడు గంగాధరం వగైరాల వలన క్రయం పొంది శ్రీ ప్రత్తిపాడు రిజిష్టర్ ఆఫీస్లో దస్తావేజు నెం. 885/1963వ సం॥ము ద్వారా వచ్చినది. **పై ఉదహరించిన 17,18, సర్వే నెంబర్లు నందు వున్న భూమి య. 57.00 యకరములు** ఇందలి పై అయిటములలో భూమికి గురించి ఎవ్వరికి అయిన వివాదములు వున్నచో సదరు వ్యక్తులు నా క్లయింటు చేయించుకున్న ఆస్థికి మీ దగ్గర ఎమైనా లావాదేవీలు కాఫీలు వున్నచో ది. 10-04-2025వ తేది లోపు ఈ దిగువ చిరునామాకు తెలియచేయగలరని బహిరంగ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియపరుచు చున్నాము. మరియు సదరు వ్యక్తులు నా క్లయింటు తీసుకోను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు భాధ్యతవహించవలసి వస్తుంది.

గోసుల దుర్గారావు, న్యాయవాది
అమరావతి పోలీస్ స్టేషన్ ఎదురు,
అమరావతి : 522020,
సెల్ నెంబరు : 9381597304.

ఐవిఆర్ఎస్ కాల్స్‌పై షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి-ఈపూరు

పట్టాదారు పాస్ పుస్తకాలు, క్షేత్రస్థాయిలో భూ పరిశీలన, ముందస్తు నోటీసులకు సంబంధించిన ఐవిఆర్ఎస్ కాల్స్‌లో ఫిర్యాదులు అందిన క్రమంలో ఆరుగురు వీఆర్వోలకు, గ్రామ సర్వేయర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తహశీల్దార్ ఎ.నళిని బుధవారం తెలిపారు. కొండ్రముట్ల వీఆర్వో కెవిహెచ్ఎస్ నాగరాజుపై నాలుగు ఫిర్యాదులు, కొచ్చర్ల విఆర్ఒ వి.శాంసన్ పై ఐదు ఫిర్యాదులు, ఈపూరు విఆర్ఒ బి.అశోక్ పై నాలుగు ఫిర్యాదులు, ఇనిమెళ్ల, ఎ.ముప్పాళ్ల-1 వీఆర్వో షేక్ ఎ.మీరావలిపై రెండు ఫిర్యాదులు, ఎ.ముప్పాళ్ల-1 గ్రామ సర్వేయర్ బి.నాగరాజుపై ఒక ఫిర్యాదులు వెళ్లడంతో షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

రేపు రుణార్హత మేళా

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

స్వయం ఉపాధి కల్పనలో భాగంగా బిసి, ఈబిసీ, కాపు, జనరిక్ ఫార్మసీ లబ్ధిదారులకు మాచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రుణార్హత మేళా నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఫణికుమార్ బుధవారం తెలిపారు. సెలక్షన్ కమిటీ ద్వారా లబ్ధిదార్ల ఎంపిక ఉంటుందని, మండల పరిధిలోని అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు, సెలక్షన్ కమిటీ సభ్యులు తప్పక హాజరు కావాలని కోరారు. రుణార్హత మేళా (క్రెడిట్ క్యాంపు) గురించి అన్ని గ్రామ పంచాయితీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో టాంటాం ద్వారా, మైకు ద్వారా ప్రచారం నిర్వహించి ధరఖాస్తుదారులకు విషయం తెలియజేయాలన్నారు. దరఖాస్తుదారులు 28వ తేదీ ఉదయం 10 గంటలకల్లా హాజరుకావాలని ఎంపిడిఒ ఫణికుమార్ సూచించారు.

31లోగా రేషన్ కార్డుదారులకు ఈకెవైసి పూర్తి చేయాలి : జెసి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రేషన్ కార్డుదారుల ఇకెవైసి ప్రక్రియను 31వ తేదీకి ముందుగానే పూర్తి చేయాలని పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్లను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ఆదేశించారు. ఈ మేరకు బుధవారం నరసరావుపేట కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల్లో, రేషన్ షాపుల్లో డీలర్ వద్ద ఉన్న ఈ-పాస్ పరికరాలు ద్వారా, మొబైల్ యాప్ ద్వారా ఈకెవైసి అప్‌డేట్ చేయొచ్చన్నారు. 5 ఏళ్ల లోపు పిల్లలు మినహా, మిగిలిన లబ్ధిదారులు ఈకెవైసి ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు.

'పల్లె పురస్కరిణి'కి 4 చెరువులు ఎంపిక

ప్రజాశక్తి -రెంటచింతల

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద 2025- 26 ఆర్థిక సంవత్సరంలో జల సంరక్షణ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించినట్లు ఏపీవో జయచంద్ర తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పల్లె పురస్కరిణి పేరుతో చెరువుల అభివృద్ధికి గాను రెంటచింతల, తమ్మకోట, మల్లవరం, పాలువాయి గ్రామాల చెరువులకు ఒక్కొక్క దానికి రూ.12.50 లక్షలు చొప్పున రూ.50 లక్షలు, 160 ఫారం పాండ్స్ నిర్మాణానికి రూ.80 లక్షలు, వ్యక్తిగత కంపోస్ట్ ఎరువు తయారీకి గాను రూ.11 లక్షలు, పశువులకు 30 నీటి తొట్ల నిర్మాణానికి రూ.9 లక్షలు మంజూరైనట్లు వివరించారు. మొత్తం రూ.1.50 కోట్లతో చేపట్టబోయే పనులకు మే ఆఖరి కల్లా పూర్తి చేయాల్సిందన్నారు.

5న విజయవాడలో విఆర్ఎల రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి- సత్తెనపల్లి

రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

విజయవాడలో వచ్చేనెల 5వ తేదీన జరిగే గ్రామ రెవెన్యూ సహాయకుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వీఆర్ఏల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బందగీ సాహెబ్ అన్నారు. ఈ మేరకు కరపత్రాన్ని బుధవారం స్థానిక పుతుంబాక భవన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యనియన్ సత్తెనపల్లి మండల అధ్యక్షులు రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బందగీ సాహెబ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే రాష్ట్ర వ్యాప్తిత ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. వీఆర్ఏలకు గత 8 సంవత్సరాలుగా జీతాలు పెంచలేదని, ప్రమోషన్లు ఇవ్వలేదని చెప్పారు. ప్రభుత్వాలు మారుతున్నా విఆర్ఎల కష్టాలను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణలో వీఆర్ఏలకు పే స్కేలు అమలవుతోందని, ఇక్కడా అమలు చేయాలని మంత్రులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా చేస్తున్న కనికరించడం లేదని విమర్శించారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న నామినీలను వీఆర్ఏలుగా గుర్తించడం లేదన్నారు. అటెండర్ నైట్ వాచ్మెన్ వీఆర్వో, రికార్డ్ అసిస్టెంట్ ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దొడ్డిదారిన నైట్ వాచ్మెన్ డ్యూటీలను బలవంతంగా చేయించుకోవడం ఆపేయాలన్నారు. ఈ సమస్యలపై ఎప్పటి నుండో ఆందోళన చేస్తున్నామని, ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అయినా విఆర్ఎల సమస్యలు చర్చకొస్తాయని చూసినా ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సులో విఆర్ఎలంతా పాల్గొని ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

నవోదయ విద్యాసంస్థకు ఎంపికైన షేక్ రెహనాను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు

నవోదయకు ఓక్ బ్రిడ్జి స్కూల్ విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - మాచర్ల

వెనుకబడిన పల్నాడు ప్రాంతం విద్యార్థులు దేశ ప్రతిష్ట చెందిన నవోదయ విద్యాసంస్థలో ప్రవేశం పొందటం వారికి శిక్షణిచ్చిన ఓక్ బ్రిడ్జి స్కూల్ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని విద్యాసంస్థల చైర్మన్ కొమ్మారెడ్డి చలమారెడ్డి అన్నారు. పట్టణంలోని ఓక్ బ్రిడ్జి స్కూల్ విద్యార్థి షేక్ రెహనా నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు పొందిన నేపథ్యంలో విద్యార్థినిని అభినందించి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విద్యను ఉచితంగా అందిస్తారని, దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను ఒకచోటకు చేర్చి విబిన్నభాష వర్గాలను అనుసంధానం చేసి బోధన అందిస్తాయని చెప్పారు. అధిక సౌకర్యాల మధ్య జాతీయ సమైక్యతను ప్రోత్సహించడం, సామాజిక భావనను సుసంపన్నం చేయటం నవోదయ విద్యాసంస్థల లక్షణమని చెప్పారు. ఇటువంటి సంస్థలు సీటు పొందటం వారికి శిక్షణ అందించిన ఉపాధ్యాయుల బోధన కృషిని అభినందించారు. కార్యక్రమములో ప్రిన్సిపల్ షేక్ ధరియవలి, వైస్ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, పల్నాడు జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ షేక్ నాగర్‌వలి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, శ్రీనివాసరావు, అనుపమ, కవిత పాల్గొన్నారు.

నేడు కొండాయపాలెం ఉపసర్పంచ్ ఎన్నిక

ప్రజాశక్తి-ఈపూరు : మండలంలోని కొండాయపాలెం ఉప సర్పంచ్ ఎన్నిక గ్రామ సచివాలయం వద్ద గురువారం నిర్వహిస్తామని ఈవోపీఆర్డి నాగేండ్ల రత్నం బుధవారం తెలిపారు. ఉపసర్పంచ్ రాజీనామా చేయగా ఆయన స్థానంలో నూతనంగా ఉపసర్పంచ్ ఎన్నిక జరగనుంది. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రత్నబాబు వ్యవహరిస్తారు. పంచాయతీలో 8 మంది వార్డు సభ్యులు ఉండగా చేతులెత్తే పద్ధతి ద్వారా ఎన్నిక ఉంటుంది.

వ్యాధి నిరోధక టీకాలపై పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : గ్రామీణ ప్రాంతాలలో ఆశాలు నిర్వహించిన సర్వేలో గుర్తించిన రోగుల పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ గీతాంజలి అన్నారు. రొంపిచర్ల మండలం విప్పర్లపల్లిలో వ్యాధి నిరోధక టీకాలు, ఇంటింటా వైద్యం కార్యక్రమాన్ని ఆమె బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికార్లు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సాయిబాబు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే గూడ్స్ పాయింట్ వద్ద లోడింగ్ అన్‌లోడింగ్ ప్రారంభం

ప్రజాశక్తి - నాదెండ్ల

ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నా సాతులూరు రైల్వే గూడ్స్ లోడింగ్ అన్లోడింగ్ పాయింట్ ప్రారంభమైంది. దీంతో పల్నాడుతోపాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుదూర ప్రాంతాల నుండి రోజుకి 150 లారీల నుండి 200 లారీల మొక్కజొన్న రవాణా అవుతోంది. మొక్కజొన్నను తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఒక్కొక్క గూడ్స్‌కు సుమారు 130 లారీల లోడు పడుతున్నట్లు తెలిపారు. లోడింగ్ అన్‌లోడింగ్ రవాణా పాయింటు ద్వారా సుమారు 300-500 మంది కార్మికులకు పని దొరికే అవకాశం ఉన్నట్లు తెలిపారు. సుమారు నెల 15 రోజుల వరకు ఈ పని ఉంటుందని, అనంతరం ఎరువులు, ఇతర పంటల రవాణా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో ఇక్కడ మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం ఆధ్వర్యంలో

జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు

4, 5, 6 తేదీల్లో యడ్లపాడులో నిర్వహణ

ప్రజాశక్తి - యడ్లపాడు

పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం 22వ జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు వచ్చేనెల 4, 5, 6 తేదీల్లో యడ్లపాడు పుచ్చలపల్లి సుందరయ్య కళా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు వేదిక (తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళనం), పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పోటీల ప్రదర్శన వివరాలను వెల్లడించారు. 4వ తేదీ శుక్రవారం రాత్రి 7:30 గంటలకు కావూరి సత్యనారాయణ రచనకు ఏపూరి హరిబాబు దర్శకత్వ వహించిన అమరావతి ఆర్ట్స్ (గుంటూరు) వారి 'చిగురు మేఘం' నాటిక, రాత్రి 9:30 గంటలకు చెరుకూరి సాంబశివరావు రచన, దర్శకత్వం వహించిన ఉషోదయ కళానికేతన్ (కట్రపాడు) వారి 'కిడ్నాప్' నాటిక, రాత్రి 10:30 గంటలకు వల్లూరి శివప్రసాద్ రచనకు, గంగోత్రి సాయి దర్శకత్వం వహించిన అరవింద ఆర్ట్స్ (తాడేపల్లి) వారి 'విడాకులు కావాలి' నాటిక. 5వ తేదీ శనివారం రాత్రి 7:30 గంటలకు పిటి మాధవ్ రచనకు, గోపరాజు విజయ్ దర్శకత్వం వహించిన శ్రీసాయి ఆర్ట్స్ (కొలకలూరి) వారి 'జనరల్ బోగీల' నాటిక, రాత్రి 8:30 గంటలకు సునయన నిర్వహణలో..అక్కల తామేశ్వరయ్య రచనకు, వడ్డాది సత్యనారాయణ దర్శకత్వం వహించిన యువభేరీ థియేటర్స్ (హైదరాబాద్) వారి 'నా శత్రువు' నాటిక, రాత్రి 9:30 గంటలకు గోరంట్ల సురేంద్ర నిర్వహణలో.. శ్రీ అగస్త్య రచనకు, వైవి చౌదరి దర్శకత్వం వహించిన కళానికేతన్ (వీరన్నపాలెం) వారి 'ఋతువులేని కాలం' నాటిక, రాత్రి 10:30 గంటలకు మృత్యుంజయరావు రచనకు, వైఎస్ కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించిన రసఝరీ (పొన్నూరు) వారి 'గురితప్పిన వేట' నాటిక. 6వ తేదీ ఆదివారం రాత్రి 7:30 గంటలకు తాకబత్తుల వెంకటేశ్వరరావు రచనకు, శ్రీమతులు అమృత లహరి దర్శకత్వం వహించిన అమృత లహరి థియేటర్స్ (గుంటూరు) వారి 'నాన్న నేను వచ్చేస్తున్నా' నాటిక, రాత్రి 8:30 గంటలకు శ్రీ స్నిగ్ధ రచనకు, టీవీ పురుషోత్తం దర్శకత్వం వహించిన మైత్రి కళానిలయం (విజయవాడ) వారి 'బ్రహ్మ స్వరూపం' నాటిక, రాత్రి 9:30 గంటలకు పీవీ భవాని ప్రసాద్ రచనకు జరుగుల రామారావు దర్శకత్వం వహించిన మానవతా (యడ్లపాడు) వారి 'బావా ఎప్పుడు వచ్చితివి' నాటిక ప్రదర్శనలు ఉంటాయని వివరించారు.

కేఎల్‌యు నుండి రేవేంద్రపాడు వరకు ఉన్న

పిడబ్ల్యుడి రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

రాజ్యసభ మాజీ సభ్యులు పి మధు డిమాండ్

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

విజయవాడ నుండి తెనాలి వైపు వెళ్ళు పిడబ్ల్యుడి రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు పి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎంటీఎంసీ పరిధిలోని మెల్లెంపూడి గ్రామంలో ప్రజా సంఘాల నాయకులతో కలిసి, స్థానికంగా ఉన్న మురుగునీరు, రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మంగళగిరి తాడేపల్లి పరిసర ప్రాంతాలలో విజయవాడ నుండి తెనాలి వైపు వెళ్ళు కే ఎల్ యు నుండి రేవేంద్రపాడు వరకు ఉన్న పీడబ్ల్యుడి రోడ్డును వెంటనే ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డుపై ఏర్పడ్డ గుంతలతో ప్రయాణికులు ప్రమాదానికి గురవుతున్నారని పాలక పక్షాలు పట్టించుకోకపోవడంలేదని ఆయన మండిపడ్డారు. ఈ రోడ్డు వైపు నుండి తెనాలి, మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన ప్రజలు ప్రయాణం చేస్తుంటారని, రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలకు గురవుతున్న అధికారులు కానీ, ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని అన్నారు.

మెల్లంపూడిలో మురుగు, రోడ్లను పరిశీలించిన మాజీ ఎంపి పి మధు, ప్రజాసంఘాల నాయకులు

డ్రైనేజీ, రోడ్లు, మంచినీళ్ల సమస్యల పరిష్కారం కొరకు కార్యాచరణ కమిటీ ఏర్పడిందని అన్నారు. సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో కేఎల్ యు రోడ్డు బ్లాక్ చేసి, తాడేపల్లి ప్రాంతంలో బంద్ చేస్తామని ఆయన హెచ్చరించారు. తాడేపల్లి మండల విలీన గ్రామాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు, మురుగు సమస్యను పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే లోకేష్ సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వరరావు, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు కంచర్ల సాంబశివరావు, నాగ పోగు విజయరాజు, సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకులు కొట్టె కరుణాకర రావు, ఎమ్మెల నరసింహారావు, నీరుడు దుర్గారావు, కంచర్ల జేమ్స్, మొర్ల సాంబిరెడ్డి, కురగంటి ప్రభాకర్, ఆళ్ల వెంకటప్పారెడ్డి పాల్గొన్నారు.

తగిన చర్యలు తీసుకోండి : కమిషనర్‌కు మాజీ ఎంపి మధు లేఖ

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి బైపాస్ రోడ్ లోని పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న దుర్గ ఎంక్లేవ్ అపార్ట్మెంట్ లో ఉంటున్న 32 మంది నివసించడానికి వీలు లేకుండా మురుగు అపార్ట్మెంట్ లోకి వస్తుందని, నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ పీ మధు బుధవారం ఎంటీఎంసీ కమిషనర్ ఎస్ కే అలీ భాషకు లేఖ రాశా రు. ఇక్కడ రోడ్డు మీద నిర్మించిన డ్రైనేజీ ఇంజనీరింగ్ డిజైన్ కు సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనివల్ల మురుగు నీరు ఎగదన్ని అపార్ట్మెంట్ సెల్లార్ లోకి వచ్చిందని చెప్పారు. తను స్వయంగా వెళ్లి పరిశీలించడం జరిగిందని తెలిపారు. అపార్ట్మెంట్ వాసులు తమ వాహనాలు రాకపోకలు సాగించటానికి, నడవడానికి కూడా ఇబ్బందులు పడి మురుగు నీటి మీద గానే నడవాలి చేస్తుందని చెప్పారు. మురుగు కాలువ కనపడకుండా ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ ను పగలగొట్టి, అపార్ట్మెంట్ లో నుండి మురుగునీరు సక్రమంగా కాలువలోకి పోయే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మున్సిపల్ టావుల ద్వారా వస్తున్న మంచినీరు వ్యర్ధాలతో కూడి మురికి నీరుగా వస్తుందని తెలిపారు. తమరు వెంటనే పరిశీలించి దుర్గ ఎంక్లేవ్ అపార్ట్మెంట్ లోకి మంచినీరు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న అభివృద్ధి వేదిక నాయకులు

ఏటి అగ్రహారం ప్రాంత సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఏ.టి.అగ్రహారం ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ ప్రాంత అభివృద్ధి వేదిక నాయకులు బుధవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులును కలిసి వినతిపత్రం అందజేశారు. ఎటి అగ్రహారం జీరోలైన్ నుండి ఐదవ లైను వరకు మెయిన్ రోడ్డు నిర్మాణం, కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న పారిశుధ్యం సమస్య, రైల్వే అండర్ బ్రిడ్జి పరిశుభ్రత, చుట్టుగుంట వాకింగ్‌ట్రాక్ అభివృద్ధి, పిల్లలకు ప్లేగ్రౌండ్, లైబ్రరీ, రీడింగ్ రూమ్ ఏర్పాటు, కుక్కల బెడదతో వంటి అనేక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కమీషనర్ హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎమ్.డి.అక్బర్, విశ్రాంత ఇంజనీర్ జి.వెంకట్రావు ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలివ్వాలి

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధానిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఫిబ్రవరి నెల జీతాన్ని వెంటనే ఏజెన్సీ చెల్లించాలని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఉగాది పండుగ వస్తున్నా పారిశుధ్య కార్మికులకు పెండింగ్ ఉన్న ఫిబ్రవరి నెల జీతం ఇప్పటివరకు చెల్లించక పోవడంతో ఉగాదికి కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పెండింగ్ జీతాన్ని వెంటనే చెల్లించాలని కోరుతూ సిఆర్‌డిఏ అధికారులకు పలుమార్లు అర్జీలు అందజేసి నప్పటికీ అధికారుల్లో స్పందన కనిపించడం లేదని అన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో కార్మికులు తమ జీతాల కొరకు, నిలిపివేసిన రాజధాని సామాజిక పెన్షన్ కొరకు నిరసన కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కార్మికులకు నిలిపివేసిన రాజధాని సామాజిక పెన్షన్ ను జనవరి నెల నుండి ఇస్తామంటూ కాలయాపన చేయడం తప్ప, ఇప్పటివరకు సామాజిక పెన్షన్ ను పునరుద్ధరించలేదని అన్నారు. ఇతర ప్రాంతాలలోపారిశుధ్య కార్మికులకు ఇస్తున్న విధంగా రాజధాని పారిశుధ్య కార్మికులకు కూడా రూ.21 వేలు జీతం పెంచాలని రవి డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే ఆందోళన లను దశలవారీగా ఉధృతం చేస్తామని రవి హెచ్చరించారు.

పట్టణంలో శానిటేషన్, పైపు లైన్ లీకేజీలను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి తెనాలి

పట్టణంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ బి శేషన్న పలు వార్డులలో పర్యటించారు. 21వ వార్డు పాండురంగ పేటలో వ్యాపారులు వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్లను పరిశీలించారు. నిషేధిత ప్లాస్టిక్ ను వినియోగించకూడదని వ్యాపారులకు సూచించారు. అదేవిధంగా 22,23,24 వార్డులలో శానిటేషన్ పనులను పరిశీలించిన ఆయన, సైడ్ డ్రయిన్స్ పూడిక తీయించాలని ఆదేశించారు. అలాగే ఆర్ఆర్ నగర్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను పురమాయించారు. మంచినీటి పైపులైను లీకేజ్ ని గమనించిన ఆయన తక్షణమే దానిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ శానిటరీ సెక్రటరీలు, సిబ్బంది ఉన్నారు.

లైంగిక వేధింపుల నివారణకు ఫోక్సో చట్టం

ప్రజాశక్తి - కొల్లిపర

18 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా ఫోక్సో చట్టము ఉపయోగ పడుతుందని తెనాలి జూనియర్ సబ్ జడ్జి ఎస్ కే షరీఫ్ అన్నారు బుధవారం కొల్లిపర మండల పరిషత్ కార్యాల యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి ఎస్ కే షరీఫ్ మాట్లాడుతూ ఫోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై కోటేశ్వరరావు న్యాయవాదులు బేతాళ ప్రభాకర్ రావు అనిల్ పాల్గొన్నారు

28న ధ్రువీకరణ పత్రాల పరిశీలన

ప్రజాశక్తి -తాడికొండ

కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందే అభ్యర్థులు 28న తాడికొండ మండల పరిషత్ కార్యాలయంలో రుణమేళాకు హాజరు కావాలని ఎంపిడిఓ కే.సమత వాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ కార్పొరేషన్ కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, కాపు, మేదర, శాలివాహన కార్పొరేషన్ల ఆధ్వర్యంలో జరుగు రుణమేళాకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే హాజరు కావాలని ఆమె తెలిపారు. ఆధార్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం వెంట తెచ్చుకోవాలని ఆమె అన్నారు. ఉదయం 10 గం నుండి సంబంధిత బ్యాంకు మేనేజర్లు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులను ముఖా ముఖి పరీక్ష చేసి అర్హులైన వారిని ఎంపిక చేస్తారని తెలిపారు.

వర్సిటీలో క్యాంపస్ డ్రైవ్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాలలో ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ బుధవారం నిర్వహించారు. ఈ డ్రైవ్ లో బీటెక్, ఎంటెక్ మరియు ఎంఎస్సీ విద్యార్థులకు ఆన్లైన్ అసెస్మెంట్ పరీక్షను నిర్వహించారు. ఇందులో ఎంపిక కాబడిన వారికి డెమో లెక్చర్ రికార్డింగ్ రౌండ్ సబ్జెక్ట్ మేటర్ ఎక్స్పర్ట్ రౌండ్ మరియు పర్సనల్ హెచ్ ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఎంపిక అయిన విద్యార్థులకు రూ. 7 నుండి 9లక్షల వరకు వార్షిక వేతనం ఉంటుందని మరియు మూడు లక్షలు రిటెన్షన్ బోనస్ కూడా లభిస్తుంది. ఈ డ్రైవ్ కి 200 మంది అభ్యర్థులు హాజరయ్యారని ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండి ఖాసిఫ్ అహ్మద్ తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్సెస్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ ఆఫీసర్ డాక్టర్ సూర్య కామేశ్వరి ప్రిన్సిపాల్ పీ సిద్దయ్య అసిస్టెంట్ ప్రిన్సిపల్ ఎం గోపికృష్ణ, డాక్టర్ కృష్ణ డాక్టర్ డి చంద్రమౌళి పాల్గొన్నారు.

సోలార్ పవర్ ప్లాంట్ అంశంపై కార్యశాల

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ వారి సహకారంతో బుధవారం "సోలార్ పవర్ ప్లాంట్ డిజైన్" అనే అంశంపై బీ. టెక్ విద్యార్థులకు ఒకరోజు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలకు ప్రధాన వక్తగా హెచ్ఐఇఇ మేనేజింగ్ డైరెక్టర్ కె మదన్మోహన్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సౌరశక్తి ప్రస్తుతం ఉన్న అత్యంత సమర్థవం తమైన పునరుత్పాదక శక్తులలో ఒకటని, సౌర విద్యుత్ ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ పర్యావరణానికి కాలుష్య కారకాలను ఉత్పత్తి చేయదని సోలార్ విద్యుత్ సరఫరాను అభివృద్ధి చేయాలన్నారు. సౌరఫలకాల అనుసంధానం, బ్యాటరీ మరియు ఇన్వర్టర్ ఇంటిగ్రేషన్ విత్ మెయిన్ గ్రిడ్ అనే అంశంలను వివరించారు. కార్యశాలలో డాక్టర్. ఎం. వి. ఉమామహేశ్వరి, డాక్టర్. సి.హెచ్. రవికుమార్, డాక్టర్ .ఆర్.ఎస్ .శ్రీనివాస్, డాక్టర్. వి.డి. రాజాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలను ప్రారంభించిన ధూళిపాళ్ళ

ప్రజాశక్తి చేబ్రోలు : వేజండ్ల గ్రామంలోని ఈద్గాలో రూ.1,50,000లతో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను బుధవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల న రేంద్ర ప్రారంభించారు. కార్యక్రమంలో చేబ్రోలు మండల టిడిపి అధ్యక్షులు మైలా వెంకట రామరాజు, మండల ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మీనారా యణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు జిఎంసి కార్మికులు, ఉద్యోగులకు ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పని చేసే ప్రజారోగ్య, ఇంజినీరింగ్ కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలపై ఫిర్యాదులు, అర్జీలు అందించేందుకు ఈనెల నేడు సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్ర స్థాయిలో కార్మికులు ఎదుర్కొంటున్న పిఎఫ్, ఈఎస్ఐ, రుణాలు, ఆప్కాస్ తదితర అంశాలపై, ఉద్యోగులు సమస్యలపై ఎదురవుతున్న అర్జీలను గ్రీవెన్స్‌లో అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నెలాఖరులోగా పన్నులు చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఆస్తి పన్ను చెల్లించడానికి కేవలం 5 రోజులే గడువు ఉన్నందున ప్రతి ఒక్కరూ ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలాఖరులోపు ఏక మొత్తంగా చెల్లిస్తే వడ్డీలో 50 శాతం రాయితీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పన్నులు చెల్లింపుదారుల సౌలభ్యం కోసం అదనపు కౌంటర్లు ఏర్పాట్లు చేస్తున్నామని, ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకూ కౌంటర్లు పనిచేస్తాయన్నారు. అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు బుధవారం మెయిన్ ఆఫీస్ లోని ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లను పరిశీలించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.పన్ను చెల్లింపుదారులకు వీలుగా వేసవిని దృష్టిలో ఉంచుకొని వేచి ఉండకుండా అదనపు కౌంటర్లు, కుర్చీలు, టెంట్, తాగునీటి సదుపాయాన్ని, కౌంటర్ల వద్ద ఫ్యాన్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

తెనాలి ఆర్టీసీలోఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎపిఎస్ ఆర్టీసీ జిల్లా ప్రాంతీయ అధికారి యం రవి కాంత్ తెనాలి డిపోలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాల నిర్వహణను ఆయన దగ్గరుండి పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ విభాగా నికి సంబంధించిన సర్వీసులను రివ్యూ చేసి తక్కువగా ఉన్న ఈపికె సర్వీసులను పెరిగే విధంగా పలు సూచనలు చేశారు. సిబ్బందితో గేట్ మీటింగ్ ఏర్పాటుచేసి వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సర్వీసుల్లో సమయపాలన పాటించాలన్నారు. డ్రైవర్స్ ఎటువంటి వ్యసనాలకు బానిసలవ్వద్దన్నారు. గ్యారేజీలో అన్ని విభాగాలను తనిఖీలు చేసి బస్సులు బ్రేక్ డౌన్ కాకుండా అప్రమత్తంగా ఉండాలని డ్రైవర్లకు సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

క్యూలెక్స్ దోమతో జాగ్రత్త..

పి హెచ్ సి వైద్యురాలు డాక్టర్ మానస మంజరి

ప్రజాశక్తి- తాడేపల్లి : ఫైలేరియాకు మూల కారణమైన క్యూలెక్స్ దోమతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు డాక్టర్ మానస మంజరి చెప్పారు. బుధవారం తాడేపల్లి ప్రకాష్ నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులతో పాటు వారు ఉపయోగించుకోవడానికి వీలుగా బకెట్, జగ్గు, సబ్బు, ఆయింట్మెంట్, టవలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలు మురుగునీరు నిలవ లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగు నిల్వల వల్లే క్యూలెక్స్ దోమవృద్ధి అవుతుందని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడుకోవాలని సూచించారు. ఇళ్లల్లో ఉన్న తొట్లు, పూల కుండీలు, డ్రమ్ముల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ గురు కుమార్, ఎస్ ఇ ఓ సుధీర్ కుమార్, సూపర్వైజర్లు శంకర్రావు, రమాదేవి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

సమస్యల పరిష్కారానికే పబ్లిక్ గ్రీవెన్స్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవిన్స్‌లో పాల్గొని ప్రజల నుండి ఎమ్మెల్యే వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలో పలు స్థల వివాదాలపై రెవెన్యూ అధికారులకు పలుమార్లు విన్నవించినా చర్యలు తీసుకోలేదని ఎమ్మెల్యేకు ప్రజలు విన్నవించారు. స్పందించిన ఆయన వెంటనే వీటిపై విచారణ చేసి, కబ్జాకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు విన్నవించారు. కొన్ని సమస్యలను ఎమ్మెల్యే అక్కడిక్కడే పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ వైసిపి నేతల భూఅక్రమాలు భారీ స్థాయిలో వెలుగులోకి వస్తున్నాయన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్రాభిద్ధికై శ్రమిస్తున్నారన్నా రని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తోందన్నారు.

జామాయిల్ వేలంపాటలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలోని అటవీ శాఖ పరిధిలో ఉన్న వినుకొండ, మాచర్ల పిడుగురాళ్ళ జామాయిల్ కర్ర వేలం పాటలలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని సామాజిక వన రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డే హనిమిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జామాయిల్ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా అటవీశాఖ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అటవీశాఖ అధికారులు నిర్వహించిన వేలం పాటలో కర్రని తరలిస్తున్న కంపెనీలు అక్రమ రవాణాకి నిరసనగా డిఎఫ్ఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిఎఫ్ఓ జి. కృష్ణప్రియకు వినతి పత్రం అందజేశారు. హనిమిరెడ్డి మాట్లాడుతూ వ్యాపారులు కర్ర అక్రమం గా రవాణా చేస్తూ కంపెనీలకు తరలించారన్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్, రైతు సంఘం నాయకులు తాళ్లూరి బాబురావు, కె.వీరారెడ్డి, కొల్లి రంగారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్, ఎస్.కె హుస్సేన్, కాసారాంబాబు, శేషయ్య పాల్గొన్నారు.



బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఆంజనేయులు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలోని ప్రజల ప్రతికష్టంలో ఆత్మబంధువులా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదుకుంటున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థికసాయం చెక్కులను లబ్ధిదారులకు ఆంజ నేయులు అందజేశారు. వినుకొండ నియోజకవర్గానికి చెందిన మొత్తం 30 మంది బాధితులకు 24.40 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలు జీవీ ఆంజనేయులు, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియ జేశారు.

ప్రజా సమస్యలపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

అధికారులు బాధ్యతగా, జవాబుదారీతనంతో ఉండాలి : వినుకొండ ప్రజా దర్బార్‌లో చీఫ్ విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

ప్రజా సమస్యల పట్ల అధికారులు ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని, ప్రతి ఒక్కరు కూడా బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో ఉండాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి కట్టుగా పనిచేసి ప్రజల సమస్యల పరిష్కారంలో విను కొండ నియోజకవర్గాన్ని, పల్నాడు జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాల్సిన అవసరం ఉందన్నారాయన. బుధ వారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి న ప్రజల నుంచి వినతులు స్వీకరించి సంబంధిత అధికా రులతో మట్లాడారు చీఫ్ విప్ జీవీ. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాధనంతో జీతాలు తీసుకునే ప్రతిఒక్కరు బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఆంజనేయులు

పంచాయతీ సర్పంచ్‌లు, వీఆర్వో లు, మండలస్థాయి అధికారులు కూడా ఇకపై ప్రజా సమస్యల పరిష్కారంలో భాగం కావాలని సూచిం చారు. ఇలా ప్రజల అర్జీల ద్వారా ఎన్నో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయినందుకు సంతోషంగా ఉందని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు.

తాగునీటి చెరువులను సంరక్షించండి

శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నియోజకవర్గంలోని తాగునీటి చెరువుల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, చెరువుల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసి, గట్లపై మంచి మొక్కలు పెంచాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామంలోని మంచినీటి చెరువును, కుప్పగంజి వాగుపై ఉన్న ఎత్తిపోతల పథకాన్ని (లిఫ్ట్) పరిశీలించారు. చెరువులోని పూడికను వేసవిలోనే తొలగించాలని, ఎలాంటి నాచు, తూటికాడసహా, ఇతర వ్యర్థాలు లేకుండా చూడాలని, చెరువుగట్టుపై మంచి మొక్కలు పెంచాలని ఆర్.డబ్ల్యూఎస్ పంచాయతీ అధికారుల్ని ఆదేశించారు. చెరువుకు నీటి సరఫరా కోసం కుప్ప గంజి వాగుపై రూ.25 లక్షలతో ఇటీవలే మరమ్మతులు చేసిన లిఫ్ట్‌ను పరిశీలించి అధికారులకు పలుసూచనలు చేశారు. ఇటీవలే లిఫ్ట్‌కు మరమ్మతుల చేసినందున మోటార్లను జాగ్రత్తగా వినియోగించాలని చెప్పారు. లిఫ్ట్ పాడైతే తాగునీటికి ఇబ్బంది అవుతుందని, ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా పని చేయాలన్నారు. లిఫ్ట్ ద్వారా లింగంగుంట్ల, కావూరు, పురుషోత్తమపట్నం గ్రామాలకు తాగునీరు, 2586 ఎకరాలకు సాగునీరు అందుతుందనే నిజాన్ని గుర్తించి పనిచేయ్యలని సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సాదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, సత్యనారాయణ, కిషోర్, అధికారులు, పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ 1వ వార్డు పరిధిలోని వెన్నపూస కాలనీలో ఈనెల 25న జరిగిన అగ్నిప్రమాదంలో నష్ట పోయిన బాధిత కుటుంబాలకు శివశక్తి లీలా అండ్ అంజ న్ ఫౌండేషన్ అండగా నిలిచింది. బాధిత కుటుంబాలకు రూ.3 వేల చొప్పున నగదు సాయం, వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, బియ్యం అందజేశారు. వినుకొండలోని కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనే యులు, మక్కెన మల్లికార్జునరావు అగ్నిప్రమాద బాధితులు తిరుమల శ్రీను, తిరుమల రమణయ్య, తిరుమల గోవింద్‌కు సాయం అందజేశారు. కార్యక్రమంలో శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ మేనేజర్ రమేష్, పీవీ సురేష్, మురళీకష్ణ, వడితె శ్రీను నాయక్, పొన్నూరు చిన్నా, షేక్ ఖాసిం, జి. సుబ్బారావు, తిరుమల రాజు పాల్గొన్నారు.

కులవ్యవస్థ ఉన్నంత వరకు అంతరానితనం రూపుమాపదు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

దేశంలో కులవ్యవస్థ ఉన్నంతకాలం అంటరానితనం దాని రూపము మార్చుకుంటుందే కానీ పూర్తిగా అంతం కాలేదని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ సుబ్బారావు బుధవారం అన్నారు. మండల పరిధిలోని మురికిపూడి గ్రామంలో జరిగిన భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కులాన్ని, మతాన్ని తక్షణమే రాజకీయాల నుంచి వేరు చెయ్యాలని, లేకుంటే జాతిని ప్రమాదంలో పడుతుందని కులవ్యవస్థ ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగుతూనే ఉంటాయన్నారు. కులం, మతము, వర్గం ప్రాంతీయ తత్వంతో కూడిన రాజకీయాలు దేశాభివృద్ధికి గొడ్డలి పెట్టు అన్నారు. అందుకని తక్షణమే రాజకీయాల నుండి కులాన్ని మతాన్ని వేరు చేయాలన్నారు. కార్యక్రమంలో జమ్మలమడక ఆదిబాబు, పి.అబ్రహం కే.అంజలి, బి.సోమయ్య, ఎన్.మస్తాన్ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి - వెల్దుర్తి

వెల్దుర్తి మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయంలో పల్నాడు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏపీవో రేఖ జ్యోతి ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి హామీ గ్రామీణ పనుల పంచ ప్రాధాన్యాలపై బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ప్రసాదరావు హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో మొదటి త్రైమాసంలో చేయవలసిన పంచ ప్రాధాన్యాలు గురించి ప్రతి ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ కు టార్గెట్ పూర్తి చేయాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన టార్గెట్ ఉపాధి హామీ రైతుల పొలంలో సేద్యపు నీటి కుంటలు పంచ ప్రాధాన్యాలపై టార్గెట్ ఇచ్చి త్వరితగతిన పూర్తిచేసేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ముందుకు రావాలని ఎంపీడీవో ప్రసాదరావు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ చెంచయ్య పలు గ్రామపంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీల ప్రథమ చికిత్స ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లను ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్లకు అందజేయడం జరిగింది.

నేడు పిడుగురాళ్ళలో రుణ అర్హత మేళా

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ:పట్టణంలోని గాంధీనగర్ నందు గల సచివాలయంలో నేడు రుణ అర్హత మేళాను నిర్వహించనునట్లు పిడుగురాళ్ళ మున్సిపల్ కమిషనర్ పర్వతినేని శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2024-2025 సంవత్సరపు బిసి, ఈబిసి, కాపు జనరిక్ ఫార్మసీ ఋుణ అర్హత మేళాను నిర్వహిస్తున్నామనీ, లబ్ధిదారులను సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేసేందుకు అందరూ హాజరు కావాలని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, క్యాస్ట్ సర్టిపికేట్, ఇన్‌కమ్ సర్టిఫికేట్, పాస్ ఫోటోలు, బ్యాంక్ పాస్‌బుక్‌ల రెండు సెట్ల జిరాక్స్‌లను తప్పనిసరిగా తీసుకు రావాలని సూచించారు.

ప్రజాశక్తి-ఈపూరు

ఎంఎస్ఎంఈ స్వయం ఉపాధిలో భాగంగా బీసీ, ఈ బీసీ, కాపు, జనరిక్ ఫార్మసీ లబ్ధిదారులకు ప్రభుత్వం కార్పొరేషన్ రుణాలు మంజూరుకు నేడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2.30 గంటలకు రుణమేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె ప్రభాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ మేనేజర్లు,సెలక్షన్ కమిటీ సభ్యుల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని దరఖాస్తుదారులందరూ హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

కందుల కొనుగోలు ప్రారంభం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రాలలో కందుల కొనుగోలును ప్రారంభిస్తున్నట్టుగా యడ్లపాడు మండల వ్యవసాయ అధికారి సి.హెచ్. సరిత తెలిపారు. దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ ఏపీ మార్క్ ఫెడ్ వారు మండలంలోని రైతు సేవా కేంద్రాలలో కందులు, శనగల కొనుగోలు ప్రారంభించి ఉన్నారని, మండలంలో కంది, శనగ సాగు చేస్తున్న రైతులు అందరూ విరిగా తాము సాగు చేసిన పంటకు ప్రభుత్వం వారు క్వింటాకు కందికి రూ. 7550 శనగకు రూ.5650 లుగా నిర్ణయించారని, నిర్ణయించిన మద్దతు ధర కన్నా తక్కువ ఉన్న ఎడల వారు సమీపంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న వారు మార్క్ ఫెడ్ వారి ద్వారా కొనుగోలు చేస్తారని తెలియజేశారు. రైతులందరూ కంది శనగ పంటలను మద్దతు ధరకు అమ్ముకోవాల్సిందిగా కోరారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము, నిమ్మగడ్డవారిపాలెం

టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 05/2025, **తేది 26-03-2025.**

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, నిమ్మగడ్డవారిపాలెం గ్రామ పంచాయతి కి 2025-26 సం నకు ఈ దిగువ షెడ్యుల్లో చూపబడిన విధముగా రక్షిత మంచినీటి పథకమునకు చెందిన పనులు చేయుటకు వ్యక్తుల సేవలు, 2025-26 సం ప్రజారోగ్య సామానులు, స్టేషనరీ సామానులు సప్లయ్ చేయుట కొరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. 2025-26 సం॥నకు ప్రజారోగ్య పనులు, P.W.S. స్కీమ్ సామానులు, విద్యుత్ విడి భాగములు, మరియు స్టేషనర్ సామానులు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి గారిచే గాని, వారిచే అనుమతి పొందిన వారిచే గాని ది. 29-03-2025 మధ్యాహ్నం గం. 1-00 ల వరకు అదేరోజు సాయంత్రం గం. 4-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండర్ ఫారంకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ నెం	టెండర్ వివరములు	పోస్టుల సంఖ్య	ధరావత్తు 1 పోస్టు కి రూ
1	2025-26వ సం॥మునకు టెండర్ పద్ధతి పై P.W.S.పంప్ ఆపరేటర్ పోస్ట్	1	రూ.100
2.	2025-26వ సం॥మునకు ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట.		రూ.200
3.	2025-26వ సం॥మునకు P.W.S. స్కీమ్ సామానులు సప్లైచేయుట.		రూ.200
4.	2025-26వ సం॥మునకు విద్యుత్ విడి భాగములు సప్లైచేయుట.		రూ.200
5.	2025-26వ సం॥మునకు స్టేషనరి సామానులు సప్లైచేయుట.		రూ.200

స్థలము :- నిమ్మగడ్డవారిపాలెం
తేది :- 26-3-2025

సం॥ చేపర్తి చక్రవర్తి
పంచాయతీ కార్యదర్శి,
నిమ్మగడ్డవారిపాలెం గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయితీ కార్యాలయం, అత్తలూరివారిపాలెం

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 08/2025 **తేది: 24/03/2025**

గుంటూరు జిల్లా కొల్లిపర మండలము అత్తలూరివారిపాలెం గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదాహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ్ టెండర్లను ది. 28-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునుకి గాని వారి అనుమతి పొడిన వారికి గాని అందచేయవలసినదిగా కొరటమైనది సకాలంలో రాని టెండర్లు దారావత్తు లేని టెండర్లు స్వికరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకోన వచ్చును.

షెడ్యూలు

వ.నెం	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు రూ.
1.	అత్తలూరివారిపాలెం గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట	100-00
2.	అత్తలూరివారిపాలెం గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన P W S సామాన్లు సప్లయ్ చేయుట	100-00
3.	అత్తలూరివారిపాలెం గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పంపు సామాన్లు సప్లయ్ చేయుట	100-00
4.	అత్తలూరివారిపాలెం గ్రామ పంచాయితీకి 25-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	100-00

(సం॥) ఎం.పద్మావతి దేవి, పంచాయతీ కార్యదర్శి, (ఇన్‌ఛార్జి),
గ్రామపంచాయతీ, అత్తలూరివారిపాలెం

ఫిర్యాదులు పట్టించుకోవడం లేదు

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు పట్టించుకోవడం లేదని ఎస్సీ సెల్ నాయకులు ముదిగొండ ప్రకాష్ ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌పై అసభ్యకర పోస్టులు పెడుతున్నారని తాము గతంలో మూడుసార్లు ఫిర్యాదు చేశామని చెప్పారు. అయినా స్పందన లేదని యశ్వంత్పూర్తి వ్యక్తం చేశారు. బుధవారం వైసిపి మహిళా నాయకులపై అసభ్యకరంగా పోస్టులు పెట్టారని ఫిర్యాదు చేశారు. పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రకాష్ కోరారు.

షాదిక్‌బాషా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

ప్రజాశక్తి తెనాలి

పట్టణానికి చెందిన షేక్ జాఫర్ సాదిక్ భాషా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందజేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జకాత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ డిఎల్ కాంతారావు, విశిష్ట అతిథిగా వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు పాల్గొన్నారు. ట్రస్ట్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కె వాసుదేవ నాయుడు, షేక్ ఖలీల్, శ్రీనివాసరావు అబ్దుల్ రవూఫ్, షబ్బీర్ భాషా దావూద్, కరిముల్లా, గౌసియా బేగం, నఫీజ్ పాల్గొన్నారు.

పట్టణంలో ప్లెక్సీలను తొలగించాలి

ప్రజాశక్తి తెనాలి

పట్టణంలో అనధికారికంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ బి శేషన్న బుధవారం ఆదేశించారు. డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జారీ చేసిన ఆదేశాల మేరకు పట్టణాన్ని ఫ్లెక్సీ ఫ్రీ టౌన్‌గా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా అనధికారి కంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, స్వతహాగా మూడు రోజులలోగా తొలగించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు విఘాతం ఏర్పడకుండా ప్రజలు సహకరించాలని, లేని పక్షంలో పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది వాటిని తొలగిస్తారని చెప్పారు.

28న చేబ్రోలులో కార్పొరేషన్ లోన్స్ క్రెడిట్ క్యాంపు

ప్రజాశక్తి చేబ్రోలు

2024 - 25 సంవత్సరమునకు సంబంధించిన క్రెడిట్ క్యాంపు కార్పొరేషన్ లోన్స్ రుణ అర్హత మేళ చేబ్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 28వ తేదీ క్రెడిట్ క్యాంపు జరుగుతుందని మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.ఉమాదేవి తెలిపారు. (ఎంఎస్ఎంఈ) సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు క్రింద స్వయం ఉపాధిలో భాగంగా బీసీ, ఈ బీసీ, కాపు జనరిక్ ఫార్మసీ లబ్ధిదారులకు ఎంపిక కొరకు సెలక్షన్ కమిటీ సభ్యులు అర్జీదారుని అర్హతలు పరిశీలించడం జరుగుతుంది. కమిటీ సభ్యులు మండల పరిధిలోని అన్ని బ్యాంక్ శాఖ అధికారులు (బ్రాంచ్ మేనేజర్లు) లోన్ అప్లికేషన్ అర్హతలను పరిశీలిస్తారు అన్నారు.

ఆహార పొట్లం అందజేస్తున్న భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు

వేంపాటి భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం అన్నదానం

ప్రజాశక్తి చేబ్రోలు

మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాటిపర్రు గ్రామానికి చెందిన వేంపాటి భాగ్యలక్ష్మి 4వ వర్ధంతి సందర్భంగా నిడుబ్రోలు రైల్వేస్టేషన్ దగ్గర అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. సంస్థ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ భోజనం అవసరత ఉన్నవారి ఆకలిని తీర్చడం కోసం గొప్ప మనసుతో ఆలోచించి సహకరించటం మంచి పరిణామమన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భాగ్యలక్ష్మి భర్త వేంపాటి సుబ్బారావు, కుమారులు రాజేష్ ఆంజనేయులు కుమార్తెలు సర్వేశెట్టి రమాదేవికి ఆయన సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం లో ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయ్ కుమార్, గోపిశెట్టి సురేష్, చిల్లా అనిల్ నాయుడు, పాపన సాంబశివరావు పాల్గొన్నారు.

113వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

తమకు న్యాయం రావలసిన బకాయిల కోసం ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు బుధవారం నాటికి 113వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎం శివ కుమారి, ఈ సారమ్మ, దుర్గభవాని, డి మల్లేశ్వరి, రమాదేవి కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కె ఆది నారాయణ ప్రారంభించారు. వారు మాట్లాడు తూ ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికుల సమస్య లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, ఎండి ఇస్మాయిల్, యెహోషువ, ఎస్.కె భాష, ఎన్ సుబ్బారావు, కె హగ్గయ్య, ఎండి రహితుల్లా, ఎస్కే కాసిం, బి దానయ్య, ఆర్ ఇస్రాయిల్, వై సాంబశివరావు, ఎస్ కే ఇమాంబి, పిబుజ్జి, వి రిబ్కా, డి రమణ, లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్యం పుట్టినరోజు

ప్రజాశక్తి చేబ్రోలు

కేక్ కట్ చేస్తున్న సుబ్రహ్మణ్యం

ఆశీర్వాదాలు, అభినం దనల తో కలిగే సంతృప్తి ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినా రాదని స్థిరాస్తి వ్యాపారస్తుడు వింధ్యశ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ గట్టుపల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. బుధ వారం తన పుట్టినరోజు సంద ర్భంగా ఆయన తన సొంత గ్రామమైన చేబ్రోలులో కుల మత రాజకీయాలకు అతీతంగా, ప్రజలు స్నేహితులు సినిమా కళాకారులు, జబర్దస్త్ హాస్య కళాకారులు వ్యక్తిగతంగా పాల్గొని, సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు అభి నందనలు ప్రశంసలు మధ్య తన పుట్టిన రోజును జరుపుకున్నారు. సొంత ఊరిలోని పేదలకు అందుబాటులో ఉంటూ, గ్రామంలో నిర్వహించే ప్రత్యేక (ఫంక్షన్లు) కార్యక్రమాలకు తమ వంతు ఆర్థిక సాయం అందించడంలో ఆయన ముందు వరుసలో ఉంటారు.

సూర్య శిల్పశాలకు దక్కిన అరుదైన గౌరవం : ఆలపాటి

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : మార్చి 30న నిర్వహించే ఉగాది పురస్కారాలకు సంబంధించిన హంస, తెలుగుతల్లి కాంస్య విగ్రహాల తయారీ నిర్వహణ బాధ్యతలు సూర్య శిల్పశాల నిర్వాహకులకు దక్కడం తెనాలికి దక్కిన గౌరవమని కృష్ణ, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం వహాబ్ రోడ్డులోని సూర్య శిల్పశాల లో రూపొందుతున్న కాంస్య విగ్రహాలను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, నన్నప నేని రాజకుమారి పరిశీలించారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉగాది పురస్కారాలు రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభావంతులను గుర్తించి గౌరవించేందుకు ఉద్దేశించి నవని, అటువంటి పురస్కారాల రూపకల్పన బాధ్యతలు కాటూరి వెంకటేశ్వర రావు, రవిచంద్ర, శ్రీహర్ష చేపట్టడం ప్రశంస నీయమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మహమ్మద్ ఖుద్దూస్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తెలుగుతల్లి విగ్రహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి

ఆస్తి పన్ను చెల్లింపు దారులకు 50 శాతం వడ్డీ రాయితీ

ప్రజాశక్తి తెనాలి :ఆస్తిపన్ను చెలింపుదారులకు 50 శాతం వడ్డీ రాయితీ ఇస్తున్నట్లు కమిషనర్ బి శేషన్న బుధవారం వెల్లడించారు. పట్టణంలో 37,041 అసెస్మెంట్లకు సంబంధించి ఆస్తి పన్ను చెల్లిం చాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు దాదాపు 30వేల అసెస్మెంట్‌లకు సంబంధించి ఆస్తి పన్ను చెల్లింపు పూర్తయిందని, ఇంకా 7 వేల పైచిలుకు అసెస్మెంట్ లకు పన్ను చెల్లించాల్సి ఉందన్నారు. వాస్తవానికి పన్ను చెల్లింపులు జాప్యం చేసిన ఆస్తి హక్కు దారులు వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుందని, అయితే ప్రభుత్వం వడ్డీలో 50శాతం రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ నెల ఆఖరులోగా బకాయి పన్నును ఏకమొత్తంలో చెల్లించిన వారికే ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. గ్రామ సచివాలయాల ద్వారా పన్ను చెల్లించవచ్చునని, వెంటనే రసీదును పొందాలన్నారు. అవసరమైతే కొన్ని ప్రాంతాలలో ప్రత్యేక కౌంటర్లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి రాంప్రసాద్ పాల్గొన్నారు.

పాస్టర్ మృతి పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి

ప్రజాశక్తి దుగ్గిరాల

ఇటీవల రాజమండ్రి వద్ద అనుమానాస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరపాలని దుగ్గిరాల మండల పాస్టర్ ఫెలోషిప్ కోరినది. స్థానిక దళిత వాడ వద్ద ఉన్న పుర వేదిక వద్ద బుధవారం జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు ప్రవీణ్ ప్రగడాల మృతిని ఖండిస్తూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు కార్యక్రమంలో ఫెలోషిప్ ప్రెసిడెంట్ సురేష్‌బాబు సెక్రెటరీ జుజ్జవరపు విజయబాబు, చల్ల బుజ్జిబాబు సుందర్‌సింగ్ ఏసు దాసు కృష్టఫర్ ఇజ్రాయిల్ మిల్టన్ పాల్గొన్నారు.

రెండ్రోజుల్లో రెండుసార్లు దొంగతనానికి యత్నం

ప్రజాశక్తి- తాడేపల్లి తాడేపల్లి సాయిబాబా గుడి వద్ద పల్లె డేవిడ్ నిర్వహిస్తున్న కిరాణా షాప్‌లో రెండు సార్లు దొంగతనానికి ప్రయత్నించారు. సోమవారం తెల్లవారుజామున తలుపులు పగలగొట్టి రూ.20వేలు విలువైన వస్తువులు తీసుకెళ్లారు. మళ్లీ బుధవారం తెల్లవారుజామున వచ్చినట్లు చూసిన వారు చెప్పన్నారు.బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నారు.

ప్రకటన

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT (JUNIOR DIVISION) AT MANGALAGIRI

O.S.NO.303/2021 IN I.A.NO.156/2025

Between :

Kondepati Mary .... Plaintiff

And

Kattepogu Koteswara Rao and '4' Others ... Respondents

D1, D2, D3 పై నెంబర్ దావాలోని I.A.No. 156/2025 లో ORDER-9, RULE-20 ప్రకారం PETITIONER లో కోర్ట్ వారు D1, D2, D3 అయిన మీరు మంగళగిరి మండలం, నిడమర్రు గ్రామం, రావిచెట్టు సెంటర్ నివాసులు అనేక పర్యాయములు నోటీసు జారీ చేసినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా పైన తెలిపిన శ్రీ కోర్ట్ వారు ఉత్తర్వులు ప్రకారం D1, D2, D3 అయిన మీరు ది. 09.04.2025 న ఉదయం 10:30 ని॥లకు హాజరు అయ్యి మీరు స్వయముగా గాని లేక మీ యొక్క లాయర్ ద్వారాగాని హాజరయ్యి మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసిందిగా లేనియెడల మీరు పరోక్షగా విచారించి తీర్మనించ బడునని ఇందుమూలం గా ఈ ప్రకటన ద్వారా మా క్లయింట్ తెలియచేయు చున్నాను.

ఇట్లు

లంకపల్లి పెద్దబుజ్జాయి B.A., L.L.B.,
ADVOCATE,
MANGALAGIRI, G.N.T (DT), A.P.,
CELL NO: 9494932386

గ్రామ పంచాయతీ కార్యాలయము, యనమదల
టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 3/2025, **తేది 21-03-2025.**

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, యనమదల గ్రామ పంచాయతి కి 2025-26 సం నకు ఈ దిగువ షెడ్యుల్లో చూపబడిన విధముగా ప్రజారోగ్య పనులు చేయుటకు వ్యక్తులు సేవలు, రక్షిత మంచినీటి పథకమునకు చెందిన పనులు చేయుటకు వ్యక్తుల సేవలు వీధి లెట్లు రిపేర్ చేయు వ్యక్తి సేవలు, 2025-26 సం P.W.S. స్కీమ్ సామానులు, విద్యుత్ విడి భాగములు, మరియు స్టేషనరీ సామానులు, ప్రజారోగ్య సామానులు సప్లై చేయుట టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి గారిచే గాని, వారిచే అనుమతి పొందిన వారిచే గాని 28-03-2025 మధ్యాహ్నం గం.1-00 ల వరకు అదేరోజు సాయంత్రం గం. 4-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండర్ ఫారంకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ నెం	టెండర్ వివరములు	పోస్టుల సంఖ్య	ధరావత్తు 1 పోస్టు కి రూ
1	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై స్వీపర్ పోస్ట్ కం అటెండర్	1	రూ.100
2.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై పంపు ఆపరేటర్ పోస్ట్ నకు.	2	రూ.100
3.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై ఎలక్ట్రిషియన్ పోస్ట్ నకు.	1	రూ.100
4..	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై ట్యాంకు వాచర్ పోస్ట్ నకు.	1	రూ..100
5.	2025-26 వ సం॥ మునకు ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట.		రూ.200
6.	2025-26 వ సం॥ మునకు P.W.S. స్కీమ్ సామానులు సప్లైచేయుట.		రూ.200
7.	2025-26 వ సం॥ మునకు విద్యుత్ విడి భాగములు సప్లైచేయుట.		రూ.200
8.	2025-26 వ సం॥ మునకు స్టేషనరి సామానులు సప్లైచేయుట.		రూ.200

స్థలము :- యనమదల
తేది :-21-3-2025

సం॥ పి.శ్రీనివాసరావు
పంచాయతీ కార్యదర్శి,
యనమదల గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయము, వంగిపురం
టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 3/2025, **తేది 21-03-2025.**

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, వంగిపురం గ్రామ పంచాయతి కి 2025-26 సం నకు ఈ దిగువ షెడ్యుల్లో చూపబడిన విధముగా ప్రజారోగ్య పనులు చేయుటకు వ్యక్తులు సేవలు, రక్షిత మంచినీటి పథకమునకు చెందిన పనులు చేయుటకు వ్యక్తుల సేవలు వీధి లెట్లు రిపేర్ చేయు వ్యక్తి సేవలు, 2025-26 సం P.W.S. స్కీమ్ సామానులు, విద్యుత్ విడి భాగములు, మరియు స్టేషనరీ సామానులు, ప్రజారోగ్య సామానులు సప్లయ్ చేయుట సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి గారిచే గాని, వారిచే అనుమతి పొందిన వారిచే గాని 28-03-2025 మధ్యాహ్నం గం.1-00 ల వరకు అదేరోజు సాయంత్రం గం. 4-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండర్ ఫారంకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ నెం	టెండర్ వివరములు	పోస్టుల సంఖ్య	ధరావత్తు 1 పోస్టు కి రూ
1	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై స్వీపర్ పోస్ట్	1	రూ.100
2.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై మోటార్ ఆపరేటర్ పోస్ట్	2	రూ.100
3.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై ఎలక్ట్రిషియన్ పోస్ట్ నకు.	1	రూ.100
4.	2025-26 వ సం॥ మునకు ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట.		రూ.200
5.	2025-26 వ సం॥ మునకు P.W.S. స్కీమ్ సామానులు సప్లైచేయుట.		రూ.200
6.	2025-26 వ సం॥ మునకు విద్యుత్ విడి భాగములు సప్లైచేయుట.		రూ.200
7.	2025-26 వ సం॥ మునకు స్టేషనరి సామానులు సప్లైచేయుట.		రూ.200

స్థలము :- వంగిపురం
తేది :-21-3-2025

సం॥ పి.శ్రీనివాసరావు
పంచాయతీ కార్యదర్శి,
వంగిపురం గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయము, కోయవారిపాలెం
టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 13/2025, **తేది 15-03-2025.**

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం,కోయవారిపాలెం గ్రామ పంచాయతి కి 2025-26సం నకు ఈ దిగువ షెడ్యుల్లో చూపబడిన విధముగా ప్రజారోగ్య పనులు చేయుటకు వ్యక్తులు సేవలు, రక్షిత మంచినీటి పథకమునకు చెందిన పనులు చేయుటకు వ్యక్తుల సేవలువీధి లైట్లు రిపేర్ చేయు వ్యక్తి సేవలు, 2025-26సం నకు ప్రజారోగ్య సామానులు P.W.S. స్కీమ్ సామానులు, విద్యుత్ విడి భాగములు, మరియు స్టేషనరి సామానులు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి గారిచే గాని, వారిచే అనుమతి పొందిన వారిచే గాని 29-03-2025 మధ్యాహ్నం గం.1-00 ల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రంగం. 4-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండర్ ఫారంకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా లేదా మార్పు చేయుటకు పంచాయితీ కార్యదర్శి గారికి పూర్తి అధికారము గలదు.

షెడ్యూలు

వ నెం	టెండర్ వివరములు	పోస్టుల సంఖ్య	ధరావత్తు 1 పోస్టు కి రూ
1	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై స్వీపర్ పోస్ట్ నకు	1	రూ.100
2.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్ధతి పై P.W.S. పంపు ఆపరేటర్ పోస్ట్	1	రూ.100
3.	2025-26 వ సం॥ మునకు ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట.	1	రూ.200
4.	2025-26 వ సం॥ మునకు P.W.S. స్కీమ్ సామానులు సప్లైచేయుట.	1	రూ.200
5.	2025-26 వ సం॥ మునకు విద్యుత్ విడి భాగములు సప్లైచేయుట.	1	రూ.200
6.	2025-26 వ సం॥ మునకు స్టేషనరి సామానులు సప్లైచేయుట.	1	రూ.200

స్థలము :- కోయవారిపాలెం
తేది :-15-3-2025

సం॥ ఆర్.విశాలాక్షి
పంచాయతీ కార్యదర్శి,
కోయవారిపాలెం గ్రామపంచాయతీ.

డీఎస్సీ ఉచిత శిక్షణకు కేంద్రాలను ఎంపిక చేసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రెసిడెన్షియల్ విధానంలో డీఎస్సీ ఉచిత శిక్షణ ఇవ్వటానికి నిర్ణయం తీసుకుందని, కావున శిక్షణ కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమ, సాధికారత అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈశిక్షణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన శిక్షణ సంస్థలలో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలోని స్టడీ సర్కిల్స్‌లో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఉచిత డీఎస్సీ శిక్షణ కోసం షార్ట్‌లిస్ట్ చేసిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల జాబితాలు జ్ఞానభూమి వెబ్‌పోర్టల్, https://mdfc.apcfss.in లో ఉన్నాయన్నారు. కావున సదరు వెబ్‌సైట్‌లో షార్ట్‌లిస్టు చేయబడిన అభ్యర్థులు తమ శిక్షణ కొరకు కోచింగ్ కేంద్రాలకు తమ ప్రాధాన్యతలను 2వ విడతగా రిజిస్టర్ చేసుకోవటానికి ఈనెల 28వ ఆఖరు తేదీ అని తెలిపారు. కావున గడువులోగా శిక్షణా కేంద్రాలను ఆన్‌లైన్‌లో ఎంపిక చేసుకోవాలన్నారు.

బండారు శివ | మధులత | జెస్సీ | మేరి సాత్విక | సాత్విక్ | సర్వేష్ | వెంకట శ్యాం

జవహర్ నవోదయకు ఏడుగురు కేరళ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా తమ స్కూల్ నెలకొల్పామని కేరళ మొడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గెల్లి గాలిరెడ్డి అన్నారు. దీనికి నిదర్శనమే ఇటీవల జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షకు సంబంధించి విడుదలైన పరీక్ష ఫలితాలలో జవహర్ నవోదయకు తమ విద్యార్థులు 7 గురు ఎంపిక కావడం అన్నారు. మండల కేంద్రం రొంపిచర్ల బిసి కాలనీలోని కేరళ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాలిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికీ తమ స్కూల్ విద్యార్థులు 40 మందికి పైగా జవహర్ నవోదయకు ఎంపికయ్యారన్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే అత్యాధునిక నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్న నేపథ్యంలో ప్రతి ఏడాది తమ విద్యార్థులు జవహర్ నవోదయకు ఎంపికవుతున్నారన్నారు. ఈ సందర్భంగా జవహర్ నవోదయకు ఎంపికైన విద్యార్థులు బండారు శివ, దేరంగుల శ్యామ్, శ్యామల మధులత, ఓర్సు సాత్విక్, గర్నెపూడి మేరీ సాత్విక, మేడికొండ జెస్సి, కొర్నెపాటి సర్వేష్ లను పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అభినందించారు.

ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి తదితరులు

కళ్లం కాలేజి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

కళ్ళం ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న 110 మంది ఇంజినీరింగ్, డిప్లొమా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రముఖ కోర్, సాఫ్ట్‌వేర్ కంపెనీలైన ఇన్ఫోసిస్, జెడ్‌ఎఫ్ గ్రూప్స్, టీవీఎస్ ఇంజినీరింగ్‌లలో ఉద్యోగాలు పొందారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర రెడ్డి తెలిపారు. ఇటీవల జరిగిన ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు పొందిన ఇంజినీరింగ్ విద్యార్థులు గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైనీ ఉద్యోగాలు పొందారని, వార్షిక వేతనం రూ.3లక్షల వార్షిక వేతనం కళాశాల ఉపాధి కల్పన విభాగ అధిపతి డాక్టర్ పి ఎల్ మాధవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.బి రెడ్డి, విభగాధిపతులు డాక్టర్ ఎం.సూర్యనారాయణ, డాక్టర్ బి.శ్రీకాంత్, ప్రొఫెసర్ రాజు, డాక్టర్ హరికష్ణ, డాక్టర్ బి బిందు మాధవి మరియు డాక్టర్ ఎం.వెంకట్రావు తదితరులు అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో సెక్రెటరీ, ప్రిన్సిపాల్

టిజెపిఎస్ కాలేజి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజి కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్స్ విభాగం ఆధ్వర్యంలో మ్యాజిక్‌బస్ ఇండియా ఫౌండేషన్ సౌజన్యంతో బుధవారం ఏర్పాటు చేసిన క్యాంపస్ డ్రైవ్‌లో 117 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్.అనితాదేవి తెలిపారు. ఈ జాబ్‌డ్రైవ్‌లో జెన్పాక్ట్, క్విస్‌క్రాప్, యాక్రోసాఫ్ట్ సొల్యూషన్స్, హెచ్‌డిబి ఫైనాన్స్ సర్వీసెస్, ఐప్రాసెస్, బ్లూస్టార్, మదర్ సన్‌సుమీ సిస్టం లిమిట్, ముతూట్ ఫైనాన్స్, విజేత సూపర్ మార్కెట్ వంటి వివిధ కంపెనీ పాల్గొన్నాయి. 280 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ డ్రైవ్‌లో రాత పరీక్ష, మౌఖిక పరీల ద్వారా 117 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.వి.బ్రహ్మం చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో మ్యాజిక్‌బస్ ఆంధ్రప్రదేశ్ మేనేజర్ సిహెచ్ మోహన్, ఆర్.పుష్పలత్, కళాశాల ప్లేస్ మెంట్ అధికారి సి.హెచ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాల క్రమబద్ధీకరణకు నెలాఖరు వరకే గడువు

ప్రజాశక్తి-గుంటూరు

లే ఔట్లు, ప్లాట్లు, అనధికార కట్టడాల క్రమబద్ధీకరణకు మార్చి 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. జిఎంసి పరిధిలో అనధికార లేఔట్లు, ప్లాట్లు, అనుమతి లేకుండా, అనుమతి పొందిన ప్లానుకు భిన్నంగా నిర్మించిన భవన సముదాయాలను లేఔట్ స్కీం, బి.పి.ఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకోవటానికి ఈనెలఖరు వరకే గడువు ఉందని, కావున వినియోగించుకోవాలన్నారు.

పట్టాభిపురం సిఐగా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పట్టాభిపురం సిఐగా గంగా వెంకటేశ్వర్లు బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరిం చారు. తుళ్లూరు నుంచి బదిలీపై ఆయన గుంటూరు పట్టాభిపురం స్టేషన్‌కు వచ్చారు. గతంలో ఆయన నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఎక్కువ కాలం పనిచేశారు. ఇటీవల సిఐగా నియమితులైన మధుసూధనరావు బాధ్యతలు స్వీకరించిన 24 గంటల్లోనే ప్రభుత్వం ఆయన్ను విఆర్‌కు పంపింది. దీంతో ఖాళీగా ఉన్న ఈపోస్టులో వెంకటేశ్వర్లును నియమించారు.

కనీస సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్యే గళ్లా మాధవికి విన్నవించిన ప్రజలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కొరవడుతున్నాయని, డ్రైన్లు, రోడ్లు మంచినీటి సమస్యలు పరిష్కరించమని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు బుధవారం స్థానిక పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవికి విజ్ఞప్తి చేశారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని, మంచినీరు సరిగా రావడం లేదని, వీధి లైట్లు వెలగడం లేదని, కాల్వల్లో మురుగునీరు పారుదల సరిగా లేదని పలువురు విన్నవించారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి బుధవారం తన కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయానికి పలువురు మహిళలు తరలివచ్చి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజాసమస్యల వెల్లువగా వస్తున్నాయని ఆమె విమర్శించారు. నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

వివిఐటిలో అంతర్జాతీయ విలువిద్య పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామం లోగల వాసిరెడ్డి వెంకటాద్రి అంతర్జాతీయ సాంకేతిక విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెరుకూరి లెనిన్ వోల్గా మెమోరియల్" నేషనల్ ఆర్చరీ చాంపియన్షిప్" పోటీలను ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ ఆథారిటీ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు, అర్జున ద్రోణాచార్య అవార్డు గ్రహీత సంజీవ సింగ్ వివిఐటియూ చైర్మన్ వాసిరెడ్డి విద్యా సాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ నేటి నుండి 29 తేదీ వరకు నాలుగు రోజుల పాటు వివిఐటి విశ్వ విద్యాలయం క్యాంపస్‌లో ఈ పోటీలు జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలకు దేశంలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 900 మంది ఆర్చరీ క్రీడా కారులు, శిక్షకులు హాజరయ్యారు. అండర్ 10, అండర్ 13, అండర్ 15 విభాగాలుగా నిర్వహించనున్న పోటీలలో తొలి రోజున 723 మంది పోటీదారులు పాల్గొన్నారు. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లడుతూ ఆర్చరీ క్రీడాకారులు అత్యున్నత శిఖరాలను అధిరోహించి రాష్ట్రఖ్యాతిని పెంచాలని కోరారు. అమరావతి వేదికగా స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వివిఐటియు చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ నేషనల్ ఆర్చరీ చాంపియన్ షిప్ పోటీలకు వివిఐటి యూనివర్శిటీ వేదిక కావడం సంతోషంగా ఉందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిఐటియూ ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, ఏపి అర్చరీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చెరకురి సత్యం, వివిఐటియూ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి అరాచకాలను బ్లూ బుక్‌లో నమోదు చేస్తున్నాం

ఉపసర్పంచ్ ఎన్నికల్లో అరాచకాలు సిగ్గుచేటు

ఓటమి భయంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యేలు రిగ్గింగ్

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందని కూటమి ప్రభుత్వ అరాచకాలను తాము బ్లూబుక్ లో రాస్తున్నమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. నరసరావుపేట పట్టణంలో బుధవారం గుంటూరు రోడ్డులోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావుపేట, రొంపిచర్ల మండలాలలో జరగబోయే వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, పోలీసులు బాధ్యత వహించాలన్నారు. నియోజకవర్గంలో ఖాళీ అయిన స్థానాలకు వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలలో టిడిపికి మెజార్టీ లేకపోయినా దౌర్జన్యంతో ఆ స్థానాలను గెలవాలని చూస్తున్నారన్నారు. నరసరావుపేట మండలంలో 17 మంది ఎంపిటిసి లలో ఒకరు మృతి చెందారని మిగిలిన 16 మందిలో ఒక్కరు మాత్రం కూటమి అధికారంలోకి వచ్చాక టిడిపిలో చేరారని ఒక్క ఎంపిటిసి స్థానంతో వైస్ ప్రెసిడెంట్ ఎన్నిక ఎలా గెలవాలనుకుంటున్నారని ప్రశ్నించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ స్వయంగా ఎంపిటిసి లకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తామని చెబుతూనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇటీవలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటమి భయంతో ఎమ్మెల్యేలు పిడిఎఫ్ ఏజంట్లపై దాడులకు, రిగ్గింగ్‌లకు పాల్పడ్డారన్నారు. పెద్దల సభకు గౌరవప్రదమైన ఎమ్మెల్సీలను పంపాల్సి ఉండగా దొంగ ఓట్లతో రిగ్గింగ్‌లతో ఎమ్మెల్సీ ఎన్నికలను అపహాస్యం చేశారన్నారు. వైసిపి వర్గీయులకు భద్రత కల్పించాలని ఎస్.పిని కలిసి విన్నవించామన్నారు. వైసిపి వర్గీయులను బెదిరించి భయపెట్టి ఎలాగైనా గెలవాలని చూస్తున్నారని ఉప సర్పంచ్ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు.

ఆర్‌విఆర్ జెసిలో అలరించిన శాస్త్రీయ సంగీత ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు

భారతీయ శాస్త్రీయ సంగీతం భారతదేశ సంప్రదా యాన్ని, సంస్కృతిని ప్రతిబింబించే గొప్ప కళారూపమని, వేల సంవత్సరాల చరిత్ర కలిగి, భక్తి, ఆధ్యాత్మి కత, వైద్యశాస్త్రం వంటి అనేక కోణాల్లో ప్రాముఖ్యత సంతరించుకున్న ఇటువంటి కళలపై నేటి తరం యువతకు అవగాహన అవసరమని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఏఐసిటిఈ – స్పిక్ మకాయ్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం దేశంలో ప్రఖ్యాతి గాంచిన వీణ వాయిద్య కళాకారిణి సరస్వతి రాజగోపాలన్, మదంగం వాయిద్య కళాకారులు కల్లూరి శ్రీనివాస్, గాత్రం, మదంగ కళాకారులు సరస్వతుల హనుమంతరావు బృందంచే శాస్త్రీయ సంగీత ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వీరు అందించిన సంగీతం శ్రోతలను అలరింపజేసింది. భారతీయ శాస్త్రీయ సంగీతం భక్తిరసాన్ని, ఆధ్యాత్మిక భావనలను వ్యక్తీకరించడానికి, మానసిక ప్రశాంతత, శరీర ఉల్లాసాన్ని పెంచుతాయని, భారతీయ శాస్త్రీయ సంగీతం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి. శ్రీనివాసరావు, కల్చరల్ కమిటీ ఇంచార్జ్ కన్వీనర్ రంగరాయ చౌదరి పాల్గొన్నారు.

సంగీత ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు